

RNI NO.TGTEL/25/A5224

జోర్దార్

JORDAR TELUGU DAILY ధి తెలుగు దినపత్రిక

అవినీతి అంతం – మా పంతం




కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 283 శనివారం, అక్టోబర్ 31 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

కామారెడ్డిలో నిబంధనలు తుంగలో తొక్కుతున్న వైద్యశాలల మందుల దుకాణాలు

– అక్రమాలపై ఔషధ తనిఖీ అధికారి పంజాబి

- అద్దె ధ్రువపత్రాలతో నడుస్తున్న మందుల దుకాణాల బాగోతం బట్టబయలు
- కామారెడ్డిలో ముగ్గురికి నోటీసులు



కామారెడ్డి జోర్దార్ ప్రతినిధి

1. అక్రమ దందా బట్టబయలు – తనిఖీలలో బయటపడిన నిజాలు

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా కొన్ని వైద్యశాలల యాజమాన్యాలు నమోదిత ఔషధ నిపుణులు లేకుండా అక్రమంగా మందుల దుకాణాలను నిర్వహిస్తున్న వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ అక్రమ దందాపై జిల్లా ఔషధ తనిఖీ అధికారి రాజారెడ్డి గారు ఉక్కుపాదం మోపారు. నిబంధనలకు విరుద్ధంగా, ఔషధ నిపుణుల ప్రత్యక్ష సేవలు లేకుండా నడుస్తున్న మూడు వైద్యశాలల మందుల దుకాణాలను గుర్తించి, ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల అనంతరం సంబంధిత యాజమాన్యాలకు కారణం చూపు నోటీసులు జారీ చేసి, వెంటనే తాత్కాలిక మూసివేత చర్యలు తీసుకున్నారు.

2. తాళం పడిన మూడు వైద్యశాలల మందుల దుకాణాలు ఏవి? ఔషధ తనిఖీ అధికారి చర్యల్లో భాగంగా మూసివేతకు గురైన దుకాణాలు ఇవి:

1. ద్వారకా వైద్యశాలలోని త్రిధా మందుల దుకాణం
2. అజయ్ వైద్యశాలలోని అజయ్ మందుల దుకాణం
3. వినాయక చర్మ వైద్యశాలలోని ఎస్ వి మందుల దుకాణం

ఈ మూడు చోట్ల నమోదిత ఔషధ నిపుణుడు అందుబాటులో లేకుండానే రోగులకు మందులు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. కొన్ని చోట్ల ధ్రువపత్రాలను కేవలం అద్దెకు తెచ్చుకుని, నిపుణుడు మాత్రం విధులకు హాజరుకాకుండా దుకాణాలు నడపడం అనే బాగోతం బయటపడింది. ఇది రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడటమే.

3. రోగుల ప్రాణాలకు ముప్పు – నిపుణుడు లేకపోతే జరిగే తీవ్ర నష్టం

ఔషధ నిపుణుడి ప్రత్యక్ష పర్యవేక్షణ లేకుండా మందుల దుకాణం నడపడం అనేది చట్టరీత్యా నేరమే కాకుండా, రోగుల ఆరోగ్య భద్రతకు తీవ్ర ప్రమాదకరం. సరైన మోతాదు, మందుల చర్య, దుష్ప్రభావాలు, కలిపి ఇవ్వకూడని మందుల గురించి రోగికి వివరించాల్సిన బాధ్యత ఔషధ నిపుణుడిదే. నిపుణుడు లేకుండా మందులు ఇవ్వడం వల్ల తప్పుడు మందులు, తప్పుడు





మోతాదులు రోగులకు అందే ప్రమాదం ఉంది. ఈ విషయంలో వైద్యశాలల యాజమాన్యాలు నిబంధనలను తుంగలో తొక్కడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

4. వ్యసనపరిచే మందులపై ప్రత్యేక నిఘా – అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట

మరోవైపు సమాజానికి హాని కలిగించే వ్యసనపరిచే మందులు, నిద్రమత్తు కలిగించే మందులు, గర్భవిచ్ఛిత్తి సామగ్రి వంటి నియంత్రిత ఔషధాల అక్రమ విక్రయాలు, దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కూడా ఔషధ తనిఖీ అధికారి రాజారెడ్డి గారు ప్రత్యేకంగా తనిఖీలు ముమ్మరం చేశారు. ఇలాంటి మందులు నిపుణుడు లేని దుకాణాల్లో యువతకు అక్రమంగా విక్రయించబడితే సమాజానికి తీవ్ర హాని జరుగుతుందని, అందుకే నిరంతర పర్యవేక్షణ అవసరమని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

5. ప్రతి దుకాణంలో నమోదిత నిపుణుడు తప్పనిసరి – సంక్షేమ సంఘం డిమాండ్

ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఔషధ నిపుణుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ బొమ్మెర గారు స్పందిస్తూ, జిల్లాలోని ప్రతి మందుల దుకాణంలో తప్పనిసరిగా నమోదిత ఔషధ



నిపుణుడు అందుబాటులో ఉండాలని తేల్చి చెప్పారు.వైద్య సంస్థల చట్టం – 2010, ఔషధ మరియు సౌందర్య సాధనాల చట్టం – 1940, ఔషధ నిపుణుల చట్టం – 1948 మరియు వాటికి సంబంధించిన నిబంధనలను ప్రతి వైద్యశాల, ప్రతి మందుల దుకాణం కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు.ఆసుపత్రులలో రోగులకు నిరంతరాయంగా ఔషధ సేవలు అందించాలంటే ప్రతి ఎనిమిది గంటల పని పూటకు తగిన సంఖ్యలో నమోదిత ఔషధ నిపుణులను నియమిం చుకో వాలని, 24 గంటలు పనిచేసే వైద్యశాలలలో మూడు పూట లకు అనుగుణంగా నిపుణుల సేవలు అందుబాటులో ఉండాలని సూ చించారు. నిపుణుల ధ్రువపత్రాలను అద్దెకు తీసుకుని దుకా ణాలు నడపడం, నిపుణుల ప్రత్యక్ష సేవలు లేకుండా మందులు అనే అక్రమ విధానాన్ని పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేశారు.

6. రాజారెడ్డి గారి పనితీరు యువ అధికారులకు ఆదర్శం

వ్యసనపరిచే మందులు, నిద్రమత్తు మందులు, గర్భవిచ్ఛిత్తి సామగ్రి అక్రమ విక్రయాలను అరికట్టడంలో ఔషధ తనిఖీ అధికారి రాజారెడ్డి గారు చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను ప్రవీణ్ బొమ్మెర గారు కొనియాడారు. సమాజానికి హాని కలిగించే ఔషధాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో ఆయన ముందువరుసలో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్నారని, ఆయన పనితీరు యువ ఔషధ తనిఖీ అధికారులకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు.

7. ఫిర్యాదులపై విచారణకు డిమాండ్ – ప్రజల ఆరోగ్యమే లక్ష్యం

కామారెడ్డిలోని త్రిధా మందుల దుకాణం, వినాయక చర్మ వైద్యశాల, ఎస్ వి మందుల దుకాణం తదితర సంస్థలకు సంబంధించి నిబంధనల ఉల్లంఘనపై ప్రవీణ్ బొమ్మెర గారు ఇప్పటికే సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదులు సమర్పించారు. ఈ ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే అంతిమ లక్ష్యంగా ప్రతి దుకాణంలో నమోదిత నిపుణుడి సేవలు అందాలని విజ్ఞప్తి చేశారు.

ఆఖరి శ్వాస వరకు

ప్రజా సేవ చేస్తూనే ఉంటా



న్యూ ఢిల్లీ :దేశం కష్టాల్లో ఉంటే సంతోషించే వ్యక్తులు కొందరు ఉన్నారని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. తనను అప్రతిష్టపాలు చేసేందుకు ఇరాన్ యుద్ధం తర్వాత రైతులకు ఎరువులు, ప్రజలకు ఎల్పీజీ గ్యాస్ అందవని కొందరు పనిగట్టుకుని వదంతులు సృష్టించారని మండిపడ్డారు. తన ఆఖరి శ్వాస ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని ప్రధాని తెలిపారు. గుజరాత్‌లోని బనస్కాంతలో 14వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అలాగే భిల్డీలో ఏర్పాటు చేసిన 'భారత్ బోవిన్ బ్రీడింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్'ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితుల మధ్య ఎరువుల ధరలు భారీగా పెరిగినా ఆ భారాన్ని రైతులపై పడకుండా తమ ప్రభుత్వం అడ్డుకుందని తెలిపారు. తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చి, వారిని సాధికారులను చేసిందని తెలిపారు."పీఎం-కిసాన్ పథకం కింద మరో విడత నిధులు రైతుల ఖాతాలకు చేరాయి. దేశానికి అత్యంత బలమైన స్తంభాల్లో మన అన్నదాతలు ఒకరు. అంతేకాదు, మా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులను శక్తిమంతులను చేయడానికే అత్యధిక ప్రాధాన్యతనిచ్చింది. ఈ రోజు, దాదాపు 10 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 18,000 కోట్లకు పైగా మొత్తాన్ని బదిలీ చేశాం. గుజరాత్‌లోని 50

పనిలేక తిరుగుతున్నానా?

రేవంత్ సర్కార్‌ను కూల్చేదాకా ఆగను



జవహర్‌నగర్: జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలనే డిమాండ్‌తో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్ర ఉద్రిక్తంగా సాగుతోంది. ఈ క్రమంలో ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం డంపింగ్ యార్డ్ తరలించేంత వరకే కాదు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే వరకు తన యాత్ర ఆగదని ఆయన హెచ్చరించారు.పనిలేక తిరుగు తున్నానంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై ఈటల ఘాటుగా స్పందించారు. "డంపింగ్ యార్డ్ తొలగి ంపు కోసం నేను పాదయాత్ర చేస్తుంటే, ఈటల రాజేందర్‌కు పనిలేక తిరుగుతున్నాడని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కేవలం డంపింగ్ యార్డ్ తరలించేదాకా మాత్రమే కాదు.. మీ ప్రభుత్వం కూలిపోయే వరకు నేను తిరుగుతూనే ఉంటా" అని ఆయన స్పష్టం చేశారు.జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ రీసైక్లింగ్ కోసం అయ్యే ఖర్చుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సిద్ధం చేయాలని ఈటల డిమాండ్ చేశారు. నివేదిక ఇస్తే, ప్రధానమంత్రి మోదీని ఒప్పించి అవసరమైన నిధులను తానే తీసుకొస్తానని ప్రకటించారు. ఒకవేళ తాను నిధులు తీసుకురావడంలో విఫలమైతే, రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సవాల్ విసిరారు.అక్టోబర్ 27న ఏదులాబాద్‌లోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఈటల తన పాదయాత్రను ప్రారంభించారు. డంపింగ్ యార్డ్ కాలుష్యం వల్ల పరిసర గ్రామాలు, కాలనీల్లోని ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని, గాలి, భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, తక్షణమే దాన్ని తరలించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

ఫార్ములా ఈ రేసు కేసు.. విచారణకు

హాజరు కాని కేటీఆర్



హైదరాబాద్: సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసు విచారణ వాయిదా పడింది. నాంపల్లి ఏసీబీ (ఎసీబీ) ప్రత్యేక కోర్టులో విచారణకు సంబంధించి సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ (ఎవీణా) మాజీ చీఫ్ ఇంజినీర్ బి.ఎల్.ఎన్. రెడ్డి కోర్టుకు హాజరయ్యారు. అయితే కేసులో మరో నిందితుడైన స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వర రావు విచారణ ప్రారంభ సమయానికి హాజరుకాకపోవడాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. సమయానికి విచారణకు హాజరుకాని కారణంగా కిరణ్ మల్లేశ్వరరావుపై ఏసీబీ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ (బీడీఐ) జారీ చేసింది. ఆ తర్వాత ఆయన కొంత ఆలస్యంగా కోర్టుకు చేరుకోవడంతో, జారీ అయిన వారెంట్‌ను రీకాల్ చేయాలని కోరుతూ ఆయన తరఫు న్యాయవాది పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమయ్యారు. మరోవైపు, ఈ కేసులో నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (ఖు=) వ్యక్తిగత ఇతర కారణాల వల్ల కోర్టుకు హాజరుకాకపోవడంతో ఆయన న్యాయవాది ఆబ్సెంట్ (హాజరు మినహాయింపు) పిటిషన్ దాఖలు చేశారు. ఫార్ములా ఈ రేసు కేసు విచారణలో భాగంగా దాఖలైన డిశ్చార్జ్ పిటిషన్‌పై కూడా కోర్టులో వాదనలు జరిగాయి. ఈ డిశ్చార్జ్ పిటిషన్‌పై తమ కౌంటర్ దాఖలు చేయడానికి ఏసీబీ తరఫు న్యాయవాదులు మరికొంత సమయం కావాలని కోర్టును అభ్యర్థించారు. శుక్రవారం నాడు ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ఏసీబీ న్యాయస్థానం తదుపరి విచారణను డిసెంబర్ 4వ తేదీకి వాయిదా వేసింది.

రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములను కాపాడాం

- మియాపూర్‌లో 550 ఎకరాలపై సుప్రీంకోర్టు తీర్పు
- భూముల విలువ రూ.50 వేల కోట్లు అని సీఎం వెల్లడి
- రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములు కాపాడినట్లు ప్రకటన
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై భూ ఆక్రమణ ఆరోపణలు



హైదరాబాద్ :మియాపూర్‌లోని 550 ఎకరాల భూములను కొల్లగొట్టేందుకు కేసీఆర్, ఆయన బంధువులు అనేక రకాలుగా ప్రయత్నించారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. భూములను కొట్టేసేందుకు గోల్డ్‌స్టోన్ ప్రసాదరావు ప్రయత్నించారన్న ఆయన ఈ భూముల విషయంలోనే బీఆర్?ఎస్ రాజ్యసభ ఎంపీ దామోదరరావుకు ప్రసాదరావు ఖరీదైన కారు బహుమతిగా ఇచ్చారని అన్నారు.కేసీఆర్ సర్కారు ఏ ప్రయత్నం చేయలేదుకొందరు అధికారులను అడ్డంపెట్టుకుని భూములు కొట్టేయాలని బీఆర్?ఎస్? నేతలు చూశారన్న సీఎం రేవంత్ రెడ్డి ఈ వివాదంలో ఆ అధికారులు కూడా అరెస్టయ్యారని తెలిపారు. మియాపూర్‌లోని 550 ఎకరాలను కాపాడేందుకు కేసీఆర్ సర్కారు ఏ ప్రయత్నం చేయలేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించి రూ.50 వేల కోట్ల ఆస్తిని కాపాడుకోగలిగామని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు రాగానే ఈ భూములు స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. అవసరమైతే ఈ భూములను వేలం వేసి దళిత, బహుజనుల కోసం ఖర్చు చేస్తామని ప్రకటించారు.

వైన్స్ షాపుల అక్రమాలపై
ఆబ్కారీ శాఖ మౌనం ఎందుకు?



■ కొలిపాక సమ్మయ్య

హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:హుజురాబాద్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని పలు వైన్స్ షాపుల నిర్వాహకులు చిన్న పర్మిట్ రూముల పేరుతో పెద్ద బార్ షాపులను నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ముదిరాజ్ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య ఆరోపించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెల్పూర్‌లోని ప్రసిద్ధ హనుమాన్ దేవాలయానికి సమీపంలో ఉన్న వైన్స్ షాపులతో పాటు పట్టణంలోని పలు దుకాణాల్లో పర్మిట్ రూములను విస్తరించి బార్ల తరహాలో నిర్వహిస్తున్నారని ఆరోపించారు.పర్మిట్ రూముల్లో కిచెన్లు ఏర్పాటు చేసి ప్లాస్టిక్ గ్లాసులు,వాటర్ బాటిళ్లను అధిక ధరలకు విక్రయిస్తున్నారని,కుళ్లిన మాంసంతో వంటకాలు తయారు చేస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు.వైన్స్ షాపుల నిర్వాహకులు సిండికేట్‌గా ఏర్పడి అక్రమాలకు పాల్పడుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.ఇప్పటికైనా ఆబ్కారీ శాఖ అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పర్మిట్ రూములపై సమగ్ర విచారణ జరిపి,

బాధ్యులైన వైన్స్ షాపుల నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొలిపాక సమ్మయ్య డిమాండ్ చేశారు.

వరికి ప్రత్యామ్నాయ పంటల సాగుపై
రైతులు దృష్టి సారించాలి

■ నీటి వనరులను సంరక్షిస్తూ ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించాలి

■ అదనపు కలెక్టర్ రవి

హసన్ పర్తి,జోర్దార్ ప్రతినిధి:రైతులు వ్యవసాయ భూముల సంరక్షణ,నేల ఆరోగ్యం,నీటి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ యన్ రవి సూచించారు.ఎల్‌నినో ప్రభావం, భూగర్భ జలాల తగ్గుదల, విద్యుత్ అంతరాయాలను దృష్టిలో ఉంచుకొని వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని రైతులకు పిలుపునిచ్చారు.హసన్‌పర్తి మండలం నాగారం గ్రామంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి అనురాధ ఆధ్వర్యంలో,గ్రామ సర్పంచ్ సందరాజు లావణ్య అధ్యక్షతన 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకొని,నేల స్వభావానికి అనుగుణంగా సమతుల్య ఎరువులు వినియోగించాలన్నారు. నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవడంతో పాటు పంటల మార్పిడి, చీడపీడలు, తెగుళ్ల నివారణపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.ప్రకృతి వనరులను సంరక్షించి భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. పంట కొయ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చవద్దని, వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని రైతు సంఘాలు,స్వయం సహాయక సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ నీటి లభ్యతను బట్టి ఆయిల్‌పామ్, కూరగాయల సాగుపై దృష్టి సారించాలన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నందున నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.

వరికి ప్రత్యామ్నాయంగా వేరుశెనగ,పొద్దుతిరుగుడు, పెసర, మినుము,

అలసంద వివిధ రకాల కూరగాయల పంటలను సాగు చేయడం ద్వారా నీటి కొరతను అధిగమించవచ్చని తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకొని వ్యవసాయం చేయాలని రైతులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఆది రెడ్డి, శాస్త్రవేత్తలు నర్సయ్య, డి ఎం డి జి ఆయిల్ ఫేడ్ డియం శంకర్,మండల వ్యవసాయ అధికారి అనురాధ,ఏఈ తరుణ్, వీఏఎస్‌లు దీపిక, రమేష్,

ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగళ్లపెల్లి తిరుపతి, గ్రామ సర్పంచ్ సందరాజు లావణ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు శైలజ,సాయి తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడిగా
సారయ్య ఎన్నిక

ఎల్కతుర్తి,జోర్దార్ ప్రతినిధి:తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఎల్కతుర్తి మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి.సారయ్య, ప్రధాన కార్యదర్శిగా పి. సదయ్య ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జె. లక్ష్మయ్య, పరిశీలకులుగా ఈ. కుమారస్వామి వ్యవహరించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి కృషి చేస్తూ సంఘం బలోపేతానికి పాటుపడతామని తెలిపారు.ఈకార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆట వస్తువులతో
ప్రీ ప్రైమరీ తరగతి గది ప్రారంభం



భద్రాద్రి కొత్తగూడెం,జోర్దార్ ప్రతినిధి:పట్వారిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చిన్నారుల కోసం ఆట వస్తువులు, ఆకర్షణీయమైన బోధనా సామగ్రితో ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ తరగతి గదిని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటపాటల ద్వారా విద్యా బోధన చేయడం వల్ల చిన్నారుల్లో చదువుపై ఆసక్తి, ఆలోచనా శక్తి, సృజనాత్మకత పెరుగుతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూరం అర్జున్ రావు, ఎంఈఓ జగపతి రావు, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఉపసర్పంచ్ బొల్లి కొండ నాగేశ్వరరావు, గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా.. ప్రతి గ్రామము

■ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి: బషీరాబాద్ మండలం రెడ్డి ఘనపూర్ గ్రామంలో రూ.68.60 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసిన బుయ్యాని మనోహర్ రెడ్డి.

అదేవిధంగా కురువ విజయలక్ష్మి రాములు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.

అనంతరం 444 స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండలాధికారులు, సర్పంచులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంజేపీ బాలికల పాఠశాలను సందర్శించిన
మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని



హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు కేసీ క్యాంపులోని ఎంజేపీ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి బాగోగులు, విద్యా సదుపాయాలు, భోజన వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు, పాఠశాలలో అవసరమైన సదుపాయాల మెరుగుదలకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సునీత బాబు, తాళ్లపెల్లి రమేష్, వెన్నెల నవీన్, మొగిలి, మహమ్మద్ ఖలీద్, పుణ్యబాబు,

భాస్కర్, స్వరూప తిరుపతి, కోఆప్షన్ సభ్యుడు జమదగ్ని,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జెండా తొలగింపుపై
చర్యలు తీసుకోవాలి

■ మచ్చ శ్రీకాంత్



టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా కర్రను తొలగించి కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం టేకుమట్ల పోలీస్‌స్టేషన్‌లో స్టేషన్ ఇన్‌చార్జి రాజమౌళికి, ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ ఆపరేటర్ సంపత్‌కు వేర్వేరుగా పిటిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మచ్చ శ్రీకాంత్ మాదిగ మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉన్న ఎమ్మార్పీఎస్ జెండాను తొలగించడం బాధాకరమన్నారు. జెండా ఉన్న ప్రదేశంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం దళితుల మనోభావాలను కించపరిచే చర్యగా పేర్కొన్నారు. ఘటనపై అధికారులు సమగ్రంగా విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో దళితులపై వివక్ష, దాడులను అరికట్టేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఘటనపై అధికారులు స్పందించకపోతే మండలంలోని దళిత సంఘాలను సమన్వయం చేసుకుని పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రాం రాంచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు రేణికుంట్ల శంకర్ మాదిగ, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు మాడుగుల వీరయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవే లక్ష్యంగా దూసుకు వెళ్తున్న నారాయణరెడ్డి

ఖమ్మం జోర్దార్ ప్రతినిధి:అమెరికాలో ఉంటూ మాతృ భూమిపైన ప్రేమతో ఇక్కడి నిరుపేదైన విద్యార్థులకు తన వంతు సహకారం అందించాలనే దృఢ సంకల్పంతో తొడ నారాయణరెడ్డి గారు ఈరోజు శీలం భాను ప్రకాష్ రెడ్డి తండ్రి అనంతరామిరెడ్డి కప్పల బంధం గ్రామం ఖమ్మం జిల్లా నిరుపేద కుటుంబంలో జన్మించిన ఇతనికి బీటెక్లో లాప్టాప్ అవసరం ఉన్నాయని తెలిసి వారు స్పందించి వారికి లాప్టాప్‌ను బహుకరించడం జరిగినది ఇట్టి బహుకరణ కార్యక్రమంలో వారి స్నేహితులు ఆవుల విజయకుమార్ రెడ్డి మారపాక ప్రభాకర్ అదేవిధంగా డాక్టర్ విజయకుమార్ పాతాలజిస్ట్ డాక్టర్ శ్రావణ్ జనరల్ సర్జన్ డాక్టర్ సునీల్ చంద్ర మెడికల్ ఆఫీసర్ ఎంజీఎం హాస్పిటల్ మరియు



విద్యార్థి యొక్క తండ్రి మరియు సోదరుడు పాల్గొనడం జరిగినది ఈ విధంగా సమావేశంలో తన వంతు సహకారం అందిస్తున్న నారాయణ రెడ్డి గారి సేవలను విజయకుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ వారు ఎల్లప్పుడూ ఇదే విధంగా తన మాతృభూమిలోని నిరుపేదలైనటువంటి విద్యార్థుల యొక్క భవిష్యత్తు కోసం సహకారం అందిస్తూ పేదరికంలో ఉన్న తల్లిదండ్రులను ప్రోత్సహిస్తూ వారి పిల్లల్ని భావితరాల ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందించాలని అదేవిధంగా తన ఫ్రెండ్స్ ని కూడా మోటివేషన్ చేసి వారు కూడా ఈ యొక్క సేవా కార్యక్రమం విధంగా కృషి చేయాలని కోరడం జరిగినది అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మాస్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతాభివందనాలు తెలపడం జరిగింది

ఎంపీటీసీ అభ్యర్థి తుర్రం వీర్రాజు గెలుపునకు
కూటమి నేతల ప్రచారం



చింతూరు,(ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో)చట్టి గ్రామంలో కూటమి బలపరిచిన బీజేపీ ఎంపీటీసీ అభ్యర్థి తుర్రం వీర్రాజు గెలుపునకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు,కార్యకర్తలు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో రోడ్లు,ఇళ్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి వేగవంతం కావాలంటే ఎంపీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ ప్రచారంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డీవీఎస్ రమణరెడ్డి, టీడీపీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు తుర్రం ముత్తయ్య, తుర్రం అశోక్ కుమార్, రవ్వ సునీత, కుంజా కన్నయ్య తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు కనీస వేతనం 30 వేలు ఇవ్వాలి



భద్రాద్రి కొత్తగూడెం,(జోర్దార్ ప్రతినిధి)అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేసి, కనీస వేతనం రూ.30 వేలు చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు డిమాండ్ చేశారు. శుక్రవారం దమ్మపేట మండలం మల్కారంలో నిర్వహించిన అంగన్వాడీ టీచర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

గ్రామస్థాయిలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు అందిస్తున్న అంగన్వాడీలకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. ఐసీడీఎస్‌కు నిధులు తగ్గించడం ద్వారా అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించి,

కార్మిక చట్టాలు వర్తింపజేయాలని, కనీస వేతనం రూ.30 వేలు, గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేయాలని కోరారు.

ఈ సమావేశంలో కౌలు రామకృష్ణ, కృష్ణవేణి, శాంతి, నాగలక్ష్మి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
శనివారం,
అక్టోబర్ 31 2026

పట్టభద్రుల ఓటరు నమోదుపై
బీఆర్ఎస్ నాయకులకు దిశానిర్దేశం



టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నాయకులకు భూపాలపల్లి నియోజకవర్గ పట్టభద్రుల ఎన్నికల ఇన్‌చార్జి రామస్వామి నాయక్ సూచించారు. బీఆర్ఎస్ భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన టేకుమట్ల మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలో అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఓటరు నమోదుకు అవసరమైన వివరాలు, ప్రక్రియపై అవగాహన కల్పించాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఒక్క అర్హుడైన పట్టభద్రుడు కూడా ఓటరు నమోదుకు దూరం కాకుండా గ్రామాల వారీగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టభద్రుల ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి, నమోదు ప్రక్రియను సులభతరం చేసేలా నాయకులు చొరవ చూపాలని తెలిపారు. కార్యక్రమంలో టేకుమట్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సట్ల రవి గౌడ్,

చిట్యాల పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు బందెల నరేష్, మాజీ వైస్ ఎంపీపీ పోతనవేణి ఐలయ్య, మారం లింగారెడ్డి, నేరెళ్ల శ్రీనివాస్, పొన్నం చంద్రయ్య, కొండ్ర ఓదెలు, టేకుమట్ల సర్పంచ్ మాట్ల శ్రీనివాస్, కలి కోట సర్పంచ్ పిట్టల వీరాస్వామి,

గువ్వాడి లక్ష్మణ్, ఓదెల రాజ్‌కుమార్, దాసరపు శ్రీనివాస్, మండల యువజన అధ్యక్షుడు ఎండీ అక్రమ్, మాస్కుల రాజయ్య తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పట్టుపురుగుల పెంపకం కేంద్రాన్ని సందర్శించిన
ఆల్ఫోర్స్ విద్యార్థులు

- క్షేత్ర పర్యటనతో వ్యవసాయం,పట్టు పరిశ్రమపై ప్రత్యక్ష అవగాహన

హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:విద్యార్థులకు పుస్తక పరిజ్ఞానంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష అనుభవాన్ని అందించడం ద్వారా వ్యవసాయం, ప్రకృతి, సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు.హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాల విద్యార్థులు విజ్ఞాన పర్యటనలో భాగంగా తుమ్మనపల్లి గ్రామంలోని పట్టుపురుగుల పెంపకం కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మల్బరీ సాగు, పట్టుపురుగుల పెంపకం, వాటి జీవన చక్రం, గూళ్ల తయారీ, వాటి నుంచి పట్టుదారాన్ని సేకరించే విధానం గురించి తెలుసుకున్నారు.రైతు బొక్కల వేణుగోపాల్ విద్యార్థులకు పట్టుపురుగుల పెంపకంలోని వివిధ దశలను ప్రత్యక్షంగా వివరిస్తూ, వాటి సంరక్షణ, అనుకూల వాతావరణం, ఆహారం, పట్టు ఉత్పత్తి ప్రక్రియను వివరించారు. సెరికల్చర్ ద్వారా రైతులకు లభించే ఉపాధి అవకాశాలు, వ్యవసాయ అనుబంధ రంగంగా పట్టు పరిశ్రమ ప్రాధాన్యతను తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తరగతి గదుల్లో నేర్చుకున్న విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం ద్వారా విద్యార్థుల్లో పరిశీలనా శక్తి, జిజ్ఞాస, ఆచరణాత్మక పరిజ్ఞానం పెరుగుతాయని తెలిపారు. ఇలాంటి విజ్ఞాన పర్యటనలు విద్యార్థుల అభ్యసనానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.పర్యటనలో విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ పట్టు పరిశ్రమపై ప్రత్యక్ష అవగాహన పొందారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సరోజినాపురం ప్రభుత్వ పాఠశాలను
ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే



భద్రాద్రి కొత్తగూడెం(జోర్దార్ ప్రతినిధి)దమ్మపేట మండలం సరోజినాపురం గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలను గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థుల చదువులో ప్రతిభను తెలుసుకునేందుకు స్వయంగా వారితో మాట్లాడి బోర్డుపై పదాలు రాయించారు.అలాగే పుస్తకాల్లోని పాఠాలను చదివించారు.

విద్యార్థులు చక్కగా చదువుతూ మంచి ప్రతిభ కనబరచడంతో వారిని అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ వారి ప్రతిభను వెలికితీస్తున్న ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ప్రశంసించారు.

ఇదే విధంగా నిరంతరం విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశా లల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు.

అల్లీపూర్ రైతు వేదికలో
పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్



పెద్దపల్లి ప్రతినిధి:అల్లీపూర్ రైతు వేదికలో పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ.. పీఎం కిసాన్ 24వ విడత నిధుల విడుదల నేపథ్యంలో రైతుల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేసిన రైతులకు, మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

అలాగే, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం లోటు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేయాలని సూచించారు.

పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు అందుతున్న ఆర్థిక సహాయం తమ వ్యవసాయ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు తెలిపారు.

హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో
డీసీపీ వార్షిక తనిఖీలు



హసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి:వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌ను సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత,కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డితో కలిసి శుక్రవారం వార్షిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా స్టేషన్‌లోని రికార్డులు,వివిధ విభాగాల పనితీరు, పెండింగ్ కేసుల పురోగతిని డీసీపీ పరిశీలించారు.సైబర్ క్రైమ్,టెక్ టీమ్ విభాగాలు సాంకేతికతను వినియోగిస్తూ నేరాల నియంత్రణకు మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు సిబ్బంది బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఇటీవల గంజాయి కేసును ఛేదించడంలో కీలకపాత్ర పోషించిన క్రైమ్ పార్టీ కానిస్టేబుళ్లు తిరుపతి, వెంకట స్వామి, బావు సింగ్‌లను డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి సీఐ ఏ. మహేందర్, ఏఎస్సై ఆర్. మల్లికార్జున్, హెడ్ కానిస్టేబుళ్లు, క్రైమ్ పార్టీ, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల ఏకపక్ష నిబంధనలపై
తల్లిదండ్రుల ఆందోళన!

(కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)ప్రైవేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర విద్యా సామగ్రిని పాఠశాలలోనే కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి.

తాజాగా ఒక ప్రముఖ విద్యాసంస్థ ఈ విద్యా సంవత్సరంలో చలికాలానికి సంబంధించి తమ పాఠశాలలో విక్రయించే స్వెటర్లనే విద్యార్థులు ధరించాలని, బయట కొనుగోలు చేసిన స్వెటర్లు ధరించి వస్తే అనుమతించబోమని ఆదేశించినట్లు సమాచారం.

ఈ నిబంధన వెనుక ఉన్న కారణాలు ఏమిటి? విద్యార్థుల యూనిఫాం ఏకరూపతే ఉద్దేశమైతే, నిర్ణీత రంగు, డిజైన్‌కు అనుగుణంగా బయట కొనుగోలు చేసిన స్వెటర్లను ఎందుకు అనుమతించకూడదు?

పాఠశాల యాజమాన్యాలకు తమ సంస్థకు సంబంధించిన కొన్ని నిబంధనలు రూపొందించే అధికారం ఉన్నప్పటికీ, అవి తల్లిదండ్రులపై అనవసరమైన ఆర్థిక భారం మోపకుండా, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉండాలి.

పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాంలు, స్వెటర్ల విక్రయాల విషయంలో పారదర్శకత, సహేతుకమైన ధరలు, తల్లిదండ్రుల ఎంపికకు తగిన వెసులుబాటు ఉండాల్సిన అవసరం ఉంది.

ఈ అంశంపై సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి, పాఠశాల నిబంధనలు వర్తించే విద్యా నియమావళికి అనుగుణంగా ఉన్నాయో లేదో పరిశీలించాలి.

విద్య పేరుతో తల్లిదండ్రులపై అన వసరమైన ఆర్థిక భారం పడకుండా తగిన చర్యలు తీసుకోవాలి.

జోర్దార్ వార్తకు స్పందన..
ఎట్టకేలకు వెబ్‌సైట్‌లో పాడిపంటల అక్టోబర్ మాసపత్రిక!



- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల జర దేకో...!!

(హైదరాబాద్ జోర్దార్ అగ్రికల్చర్ స్టాఫ్ రిపోర్ట్) పాడిపంటల మాసపత్రిక విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతోందంటూ వరుస కథనాలు ప్రచురితమైన నేపథ్యంలో ఎట్టకేలకు సంబంధిత అధికారులు స్పందించారు. ఆలస్యంగానైనా అక్టోబర్ నెల మాసపత్రికను నెల చివరి రోజుల్లో విడుదల చేసి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.అయితే, నవంబర్ నెల ప్రారంభమవుతున్న తరుణంలో అక్టోబర్ సంచికే ఇంత ఆలస్యంగా విడుదల కావడంపై రైతు సంఘాల నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కనీసం నవంబర్ నెల మాసపత్రిక అయినా మొదటి వారంలో విడుదల చేస్తారా? లేక మళ్లీ జాప్యం తప్పదా? అంటూ వారు ప్రశ్నిస్తున్నారు.

వరుస కథనాల తర్వాత స్పందన రావడంతో ఇకనైనా మాసపత్రికల విడుదలలో జాప్యం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

రేగులపాడు ఎంపీటీసీ అభ్యర్థి బుచ్చమ్మకు
మద్దతుగా ఇంటింటి ప్రచారం



చింతూరు,(ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో)రేగులపాడు ఎంపీటీసీ సెగ్మెంట్‌లో వైసీపీ బలపరుస్తున్న సీపీఎం అభ్యర్థి గుండం బుచ్చమ్మ గెలుపునకు సీపీఎం,వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.రేగుల పాడు, బొజ్జరాయి గూడెం,కోడేరు, తాళ్లగూడెం,లింగాపురం, అభిచర్ల,సీతారాంపురం, టేకులొద్ది,బురదగూడెం గ్రామాల్లో పర్యటించి ప్రజలను కలిశారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, భూమి పరిహారం, రహదారులు, తాగునీటి సౌకర్యాలపై ప్రజలతో చర్చించారు.

జాతీయ రహదారి అధికారుల నిర్లక్ష్యం
పొంచి ఉన్న ప్రమాదం

- ప్రమాదం జరగకముందే పునర్ నిర్మించండి స్థానికుల విజ్ఞప్తి.

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు పక్కన జాతీయ రహదారిపై పక్కన నిర్మించిన మురికి కాల్వపై వేసిన సిమెంట్ బిల్లా విరిగిపోవడంతో ప్రమాదం పొంచి ఉందని, రాత్రిళ్ళు వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు, జంతువులు కాలువలో పడిపోయే ప్రమాదం ఉన్నందున, జాతీయ రహదారి అధికారులు ప్రమాదం పొంచి ఉందని తెలిసినా, నిర్లక్ష్యంతో చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని, పునర్ నిర్మించడం లేదని, ప్రమాదం జరగకముందే పునర్ నిర్మించాలని స్థానికులు వాపోతున్నారు.

ప్రస్తుతానికి స్థానికులు హెచ్చరికగా కొన్ని ఖాళీ బాటిల్ క్రేట్లు, బోర్డును అడ్డుగా పెట్టినప్పటికీ, ఇది శాశ్వత పరిష్కారం కాదని ప్రమాదం జరిగి ఇబ్బందులకు గురి కాకముందే నేషనల్ హైవే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్పందించి పటిష్టమైన కొత్త స్లాబ్ లేదా సిమెంట్ మూతను ఏర్పాటు చేసి సురక్షితం చేయాలని స్థానికులు, విజ్ఞప్తి చేస్తున్నారు.



చలో " ఢిల్లీకి తరలి వెళ్లిన
బెల్లంపల్లి కాంగ్రెస్ శ్రేణులు



బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:ఓటు చోరీకి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం , రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు, ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నవంబర్ 1న నిర్వహించనున్న భారీ నిరసన ర్యాలీలో పాల్గొనేందుకు, బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు శుక్రవారంఢిల్లీకి బయలుదేరి వెళ్ళినారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు ఢిల్లీకి బయలుదేరి వెళ్తున్నామని,

ఓటు చోరీకి వ్యతిరేకంగా, ఎన్నికల సంఘంలో జరుగుతున్న అక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన ర్యాలీలో పాల్గొనేందుకు బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఏడు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్తున్నామని తెలిపారు.

దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించనున్న ఈ భారీ ర్యాలీ ద్వారా ఓటు హక్కు పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ తన గళాన్ని బలంగా వినిపించనుందనీ, దానికి మద్దతు ఇచ్చేందుకు తరలి వెళ్తున్నామని తెలిపారు.

పీఎం శ్రీ పాఠశాలల జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు
రాష్ట్రస్థాయికి 24 మంది విద్యార్థుల ఎంపిక



వరంగల్,(జోర్దార్ ప్రతినిధి):వరంగల్ జిల్లా పరిధిలోని 14 పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం ఓ సిటీ క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. ఈ పోటీల్లో 14 బాలికల జట్లు, 14 బాలుర జట్లు పాల్గొన్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 12 మంది బాలికలు, 12 మంది బాలురను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. నవంబర్ 5, 6 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు జిల్లా తరఫున పాల్గొంటారు. వీరితోపాటు ఇద్దరు గైడ్ టీచర్లు కూడా వెళ్లనున్నారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పరీక్షల విభాగం అధికారి కృష్ణమూర్తి మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కలుగుతాయని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

బాలుర విభాగంలో పర్వతగిరి మోడల్ స్కూల్ మొదటి స్థానం, నర్సంపేట ప్రభుత్వ పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి.

బాలికల విభాగంలో నెక్కొండ తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల మొదటి స్థానం, బుధరావుపేట మోడల్ స్కూల్ ద్వితీయ స్థానం పొందాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌జీఎఫ్ఐ కార్యదర్శి అనిల్ కుమార్, పీఈ టీ అసోసియేషన్ అధ్యక్షుడు మన్నెం వెంకటేశ్వర్లు, పుల్ల సుధాకర్, టి.నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు, గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుల దుర్మరణ



జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:గద్వాల జిల్లా మల్దకల్--అయిజ రహదారిపై శేషంపల్లి వేదిక సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందారు.ఈ ప్రమాదంలో అయిజ మండలం చిన్న తాండ్రపాడుకు చెందిన మహేష్, నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లాకు చెందిన లోకేష్ ప్రాణాలు కోల్పోయారు.

మరో యువకుడు కిరణ్‌కుమార్ తీవ్రంగా గాయపడటంతో అతడిని అయిజ ఆసుపత్రికి తరలించారు.ఈ ప్రమాదంపై కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

బాలల హక్కులు, పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన

హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)బాలలపై లైంగిక వేధింపులను అరికట్టి,వారి హక్కులకు చట్టప రమైన రక్షణ కల్పించేందుకు విద్యార్థుల్లో చట్టాల పై అవగాహన అవసరమని ఆల్ఫోర్స్ విద్యాస ంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నా రు.పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు లో సీనియర్ సివిల్ జడ్జి పి.బి. కిరణ్ కుమార్ విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పిం చారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాలను వివరిస్తూ, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, లైంగిక వేధింపులకు పాల్పడినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తెలియజేయా లని సూచించారు.అలాగే సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అపరిచి



తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని తెలి పారు. బాలల భద్రతకు తల్లిదండ్రులతో పాటు పాఠశాలలు, ఉపాధ్యాయులు,సమాజం కూడా బాధ్యత వహించాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను, అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం, ఏఐటీయూసీ యూనియన్

● టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి.

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయ లేదని, అన్నింటిలో అన్యా యం చేసిందని, గుర్తింపు సంఘంగా గెలుపొ ందిన ఏఐటియుసి యూనియన్ సైతం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, నమ్మించి మోసం చేసిందని, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన అధ్య క్షులు మిర్యాల రాజిరెడ్డి ఘాటుగా విమర్శించా రు. శుక్రవారం బెల్లంపల్లి ఏరియా, గోలేటి సిహె చ్ పి, జి యం కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్మికుల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, కేసీఆర్ హయంలోనే సింగరేణి కార్మికులకు ఎనలేని హక్కులు సాధించామని, ముఖ్యంగా తండ్రి కొడుకుల ఉద్యోగం ఇచ్చామని, తెలంగాణ ఇంక్రిమెంట్, ఉచిత విద్యుత్తు, గృహా



నిర్మాణానికి 10 లక్షల రూపాయల వడ్డీ లేని రుణం, తల్లిదండ్రులకు వైద్య సౌకర్యం, కార్మికుని కూతుర్లకు రెండవ డెలివరీకి, వంటి ఎన్నో హక్కు లు ఇప్పించామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నదని, మెడికల్ బోర్డు బంద్ చేసిందని, ఇక ఏఐటియుసి యూని యన్ సమ్మె పేరిట నాటకాలు ఆడి గొప్ప ఒప్పం దం చేసుకున్నామని చెప్పి కార్మికులను మభ్యపె ట్టిందనీ, మరొకసారి ధర్నాల పేరిట కార్మికులను మోసం చేస్తున్నదనీ, అన్నారు.
12వ వేతన ఒప్పందం కాలం ప్రారంభం అయి నాలుగు నెలలు గడచినప్పటికీ ఒప్పంద కమిటీని నియమించలేదని, గత దశాబ్దాలుగా సింగరేణి కార్మికులను ఈ జాతీయ సంఘాలు మాయ మా టలు చెప్పి అరచేతులో వైకుంఠం చూపెట్టి తమ పబ్బం గడుపుకున్నాయన్నారు. ఇప్పటికైనా కార్మి కుల వాస్తవాలు గ్రహించి రానున్న సింగరేణి ఎన్నికల్లో టీబీజీకేఎస్ కు పట్టం కట్టాలని, కెసిఆ ర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ద్వారా టీబీజీకేఎస్ ద్వారా మాత్రమే కార్మికుల హక్కులు సాధ్యమౌ తాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కె, సురేందర్ రెడ్డి, బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసి డెంట్ మల్రాజు శ్రీనివాసరావు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సిరి శెట్టి సత్యనారాయణ, ప్రచార కార్య దర్శి అనుముల సత్యనారాయణ, మారిన వెంక టేశ్వర్లు , ఓరం కిరణ్, సంపతీ తిరుపతి , రామ గిరి శ్రీనివాస్,వెంకటేష్
, సంగి ప్రశాంత్, మెరుగు రమేష్, మహిళా నాయకురాలు వరలక్ష్మి , జ్యోతి అర్చన, అనూష , జిఎం ఆఫీస్, సి హెచ్ పి ఫుడ్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల, దండేపల్లి, ఘటనలపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశాము

● రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.

మంచిర్యాల జోర్దార్ జిల్లా ప్రతినిధి:మంచిర్యాల పట్ట ణంలో, దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీ వల జరిగిన సంఘటనలపై సమగ్ర విచారణ జరి పేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఆదేశాల మేరకు సిసిఎస్, ఏసీబీ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.
ఈ బృందం సంఘటన స్థలాలను పరిశీలించి, సాక్షులను విచారణ చేసి, సాంకేతిక ఆధారాల ద్వారా వాస్తవాలను వెలికితీస్తారని తెలిపారు. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న నిర్ధారణ కాని వార్తలను ప్రజలు నమ్మవద్దని, పోలీస్ శాఖ విడుదల చేసే అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ఎల్లప్పు డు అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు.

తీగల కవిత ప్రచారానికి భారీ స్పందన

● చింతూరులో కూటమి అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మిరియాల శిరీష

ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో, చింతూరు:చింతూరు మండలంలో జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి బలపరిచిన జెడ్పీటీసీ అభ్యర్థి తీగల కవిత ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఏజీ కోడేరు గ్రామ ంలో ప్రారంభమైన ప్రచారం పెద్దసీతానపల్లె, ఎడుగురాళ్లపల్లె, పేగా తదితర గ్రామాల్లో కొన సాగింది. ఈ సందర్భంగా పలుచోట్ల ప్రజలు, మహిళలు ఆమెకు స్వాగతం పలికారు.
ప్రచారంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష పాల్గొని తీగల కవితకు మద్దతుగా ప్రచారం చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్ర జల్లోకి తీసుకెళ్లాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా తీగల కవిత మాట్లాడు



తూ చింతూరు మండల అభివృద్ధికి కృషి చేస్తా నని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రచారంలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన



● నాలుగు గ్రామాల్లో స్మశాన వాటికల అభివృద్ధికి 44 లక్షలు మంజూరు లిచైర్‌పర్సన్ రొంటాల సుహాసిని

హుజురాబాద్,జోర్దార్ ప్రతినిధి:హుజురాబాద్ పట్టణా భివృద్ధిలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రొం టాల సుహాసిని మనోజ్ రావు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పట్టణంలోని 9వ వార్డు దమ్మక్కపేటలో స్మశాన వాటికకు నూతన కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం ఆమె కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన, భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లా డుతూ దమ్మక్కపేటతో పాటు బోర్నపల్లి, కొత్తపల్లి, ఉప్పల్ నర్సింగాపూర్ గ్రామాల్లో స్మశాన వాటికల కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి మొత్తం రూ.44 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డును అభివృద్ధి చేసి అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.అనంతరం 9వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాన్ని ఆమె ప్రా రంభించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ ఇల్లందుల సమ్మయ్యను శాలువాతో సన్మానిం చారు. కార్యక్రమానికి హాజరైన ఇతర కౌన్సిలర్లు, పార్టీ నాయకులను కూడా సత్కరించారు.ఈ కార్య క్రమంలో కౌన్సిలర్లు సమ్మయ్య, సొల్లు సునీత, తాళ్లపల్లి రమేష్, బోరుగాల మొగిలి, మొహమ్మద్ కాలిక్ హుస్సేన్,
జొన్నోజు భాస్కర్, కోఆప్షన్ సభ్యుడు గొట్టే జమదగ్ని, కాంగ్రెస్ పట్టణ అధ్య క్షుడు మేకల తిరుపతి, నాయకులు బండ నవీన్, సందమల్ల బాబు, మాజీ కౌన్సిలర్ కొండాల్ రెడ్డి, కాంట్రాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

'అస్తిత్వం' కవితా సంకలనంలో శాంతినగర్ కవి అస్లాం రచనకు చోటు

జోగులాంబ గద్వాల జోర్దార్ ప్రతినిధి:వడ్డేపల్లి మున్సి పాలిటీ పరిధిలోని శాంతినగర్‌కు చెందిన కవి షేక్ అస్లాం షరీఫ్ రచించిన కవిత 'అస్తిత్వం' కవితా సంకలనంలో చోటు దక్కించుకుంది. స్వయంప్రభ, సంహిత నాయుడు సంపాదకత్వ ంలో 75 మంది కవుల రచనలతో రూపొందిం చిన ఈ సంకలనాన్ని గురువారం హైదరాబా ద్‌లోని త్యాగరాయ గానసభలో ఆవిష్కరించా రు.ఈ సంకలనంలో ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి ఏకైక కవిగా షేక్ అస్లాం షరీఫ్‌కు అవకా శం లభించడం విశేషం. సరళమైన భాషలో భావ గర్భితంగా కవితను రచించినందుకు పలువురు సాహితీవేత్తలు ఆయనను అభినందించారు. శాం



తినగర్‌కు చెందిన కవి రచనకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించడం పట్ల స్థానికులు హర్షం వ్య క్తం చేస్తున్నారు.

పరిశోధన రంగంలో విశిష్ట సేవలు



● ప్రొఫెసర్ గాదే సమ్మయ్యకు ఏఎస్‌టీసీ లైఫ్ మెంబర్ అవార్డు

హైదరాబాద్,(జోర్దార్ ప్రతినిధి):పరిశోధన రంగంలో విశిష్ట కృషి, శాస్త్రీయ సేవలు, విజ్ఞాన వ్యాప్తికి అందించిన విశేష సేవలకు గుర్తింపుగా కాకతీయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫా ర్మాస్యూటికల్ సైన్సెస్‌కు చెందిన ప్రొఫెసర్ గాదే సమ్మయ్య ప్రతిష్ఠాత్మక ఏఎస్‌టీసీ లైఫ్ మెంబర్ అవార్డును అందుకున్నారు.హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్--నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ)లో శుక్రవారం నిర్వహి ంచిన అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ వార్షిక మహాసభ--2026లో ఈ అవార్డును ప్రదానం చేశారు.భారత ప్రభుత్వ రం గ సంస్థ మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ (మిధాని) చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వి.ఎస్. నారాయణమూర్తి చేతుల మీదుగా ప్రొఫెసర్ సమ్మయ్య అవార్డును అందుకున్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా భారత ప్రభుత్వ భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ టి. శ్రీనివాస కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎస్ఐఆర్--ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్ కుమార్, మాజీ సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ ఎస్. చి. మోహన్ రావుతో పాటు పలువురు ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు పాల్గొన్నారు.పరిశోధన రంగంలో ప్రొఫెసర్ గాదే సమ్మయ్య చేసిన విశిష్ట కృషి, శాస్త్రీయ పరిశోధనల అభివృద్ధికి అందిం చిన సేవలు, విజ్ఞానాన్ని సమాజానికి చేరువ చేయడంలో చూపిన చొరవను గుర్తిస్తూ ఈ పుర స్కారాన్ని అందజేశారు. ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి శాస్త్రవేత్తల సమక్షంలో అవార్డు అందు కోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయనకు తోటి అధ్యాపకులు, శాస్త్ర వేత్తలు, విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలి యజేశారు. పరిశోధన రంగంలో ఆయన అందిస్తున్న సేవలకు ఈ పురస్కారం మరింత గుర్తింపునిచ్చిందని పలువురు పేర్కొన్నారు.

పోచమ్మ ఆలయం పోళ్ళను తొలగించిన ఎస్ అండ్ పిసి సిబ్బంది





● ఆందోళనకు దిగిన అశోక్ నగర్ బస్తీ ప్రజలు.

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:మంచిర్యాల జిల్లా బెల్ల ంపల్లి పట్టణంలోని అశోక్ నగర్ బస్తీ లో సిం గరేణి ఏరియా ఆసుపత్రి ప్రహరీ గోడకు అను కొని ఉన్న ఖాళీ స్థలంలో బస్తీ ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా పోచమ్మ, మైసమ్మ , విగ్రహా లను ప్రతిష్టించుకొని ఆలయం నిర్మించుకొని పూ జలు నిర్వహించుకుంటూ ఉండగా, శుక్రవారం ఉదయం సింగరేణి సంస్థకు చెందిన ఎస్ అండ్ పీసీ సిబ్బంది బస్తీ వాసులకు ఎలాంటి సమా చారం ఇవ్వకుండా, గుడి కోసం వేసిన సిమెంటు పోళ్ళను ఆకస్మికంగా కూల్చివేశారని, కాలనీ వాసులు ఆందోళనలకు దిగారు.
ఈ సందర్భంగా బస్తీ మహిళలు మాట్లాడుతూ, తాము డెబ్భై ఏళ్లుగా బస్తీలో నివసిస్తున్నామని చెత్తా చెదారాలతో ఖాళీగా ఉన్న స్థలంలో బస్తీ వాళ్లందరం కలిసి పోచమ్మ ఆలయం నిర్మిం చుకొని పూజలు నిర్వహిస్తుండగా, పోచమ్మ, మైసమ్మ, ఆలయం పోళ్లను కూల్చివేయడం సరైంది కాదని, ఈ విషయముపై సింగరేణి, ప్రభుత్వ అధికారులు,స్థానిక నేతలు బస్తీ ప్రజలకు సహకరించి ఆలయ నిర్మాణానికి సహాయ సహ కారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

స్మశాన వాటికలో అక్రమంగా నిర్మించిన రేకుల షెడ్లు కూల్చివేత



బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణంలోని షంషేర్ నగర్ స్మశాన వాటికలో ఇటీవల అక్రమ ంగా నిర్మించిన రేకుల షెడ్డును మునిసిపల్ అధి కారులు శుక్రవారం జెసిబి సహాయంతో కూల్చి వేశారు.స్థానిక ప్రజలు జిల్లా కలెక్టర్కు ప్రజావా ణిలో చేసిన ఫిర్యాదు మేరకు స్పందించిన కలెక్టర్ మున్సిపల్ అధికారులకు కలెక్టర్ కార్యాలయం నుండి అందిన ఆదేశాల మేరకు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమంగా నిర్మించిన రేకు ల షెడ్డును కూల్చివేశారు.సందర్భంగా వారు మాట్లాడుతూ, బెల్లంపల్లి పట్టణంలో ఆయా వార్డు ల్లో గృహ నిర్మాణాలు చేప ట్టాలనుకుంటే, మున్సి పల్ అధికారుల అనుమ తులు తప్పకుండా తీసు కోవాలని, లేకుండా నిర్మించిన వాటిని మున్సిపల్ నిబంధనల మేరకు కూల్చి వేస్తామని మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ హెచ్చరించారు.

కరువు మండలాల జాబితాలో సైదాపూర్‌ను చేర్చాలి

● భూగర్భ జలాలు అడుగంటి.. విద్యుత్ కోతలతో ఎండిపోతున్న పంటలు

సైదాపూర్,జోర్దార్ ప్రతినిధి:ప్రభుత్వం రాష్ట్రంలోని ఎనిమిది మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించినప్పటికీ, తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న సైదాపూర్ మండలానికి ఆ జాబితాలో చోటు కల్పించకపోవడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోరుబావుల్లో నీటి లభ్యత తగ్గిందని, మరోవైపు విద్యుత్ కోతల కారణంగా పంటలకు సకాలంలో నీరందక ఎండి పోతున్నాయని రాయికల్‌కు చెందిన రైతు చాడ ప్రకాష్ రెడ్డి తెలిపారు.సైదాపూర్ మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులను ప్రభుత్వం గుర్తిం చి, మండలాన్ని కూడా కరువు మండలాల జాబి తాలో చేర్చి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

నిమ్స్ ఆస్పత్రిలో రెండో రోజు కొనసాగుతున్న సోదాలు

పంజాగుట్టలోని నిమ్స్ ఆస్పత్రిలో అవినీతి ఆరోప ణలు వచ్చిన నేపథ్యంలో ఏకకాలంలో మూడు శాఖల అధికారులు తనిఖీలు చేపట్టారని తెలిసి ందే. కాగా రెండో రోజు ఏసీబీ సోదాలు కొనసా గుతున్నాయి. గురువారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ శాఖల అధికారులు సుమారు 15 గంటలపాటు తనిఖీలు చేపట్టారు. కాగా నిమ్స్ లో కింది స్థాయి ఉద్యోగుల నియా మకాల్లో అక్రమాలు జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. నిమ్స్‌లో స్కిల్డ్, నాన్ స్కిల్డ్ కలిపి మొత్తం 540 మంది ఉద్యోగులను నియమి ంచగా.. నియామకాల్లో అక్రమాలు జరిగినట్టు ఏసీబీకి సమాచారం అందినట్టు తెలుస్తోంది. ని యామక ప్రక్రియలో భాగంగా ఒక్కొక్కరి నుంచి రూ.60 వేలు నుంచి రూ.5 లక్షల వరకు వసూ లు చేశారని.. ఇన్‌పేషంట్ల వద్ద డబ్బులు వసూలు చేసుకోవాలని.. జీతంతోపాటు నెలకు రూ.30 వేలకు సంపాదించుకోవచ్చని చెప్పినట్టు ఆరోపణ లు కూడా ఉన్నాయి.
ఈ క్రమంలో ఏసీబీ చేపట్టిన సోదాల్లో సెక్యూరిటీ కాంట్రాక్ట్ టెండర్ వేయకుండా పాత సంస్థకే అప్పగించినట్టు గుర్తించింది.. నిమ్స్ అక్రమాల్లో



లక్ష్మీ భాస్కర్ కీలక పాత్ర పోషించినట్టు ఏసీబీకి ఆధారాలు దొరికినట్టు సమాచారం.

రికార్డుల పరిశీలన..

తొలి రోజు ఏసీబీ అధికారుల టీం నిమ్స్ ఆస్పత్రి లోని రికార్డులను తనిఖీలు చేసింది. మరోవైపు నిమ్స్ క్యాంటీన్‌లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు చేశారు. సర్జికల్ స్టోర్‌లో డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు సోదా లు నిర్వహించారు. ఏసీబీ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ డీఎస్పీ లక్ష్మీ కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏసీబీ అధికారుల బృందం నిమ్స్ పరిపాలనా విభాగం లో రికార్డులను పరిశీలించింది. సర్జికల్ స్టోర్‌లో నలుగురు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మందులు, వైద్య పరికరాల స్టోరేజీలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు

పేదల ఆత్మగౌరవానికి ప్రతీక స్మార్ట్ రేషన్ కార్డులు

- **జమ్మికుంటలో 8, 9, 10, 11 వార్డుల లబ్ధిదారులకు కార్డుల పంపిణీ**



జమ్మికుంట.(జోర్దార్ ప్రతినిధి):పేద ప్రజల ఆత్మగౌరవానికి స్మార్ట్ రేషన్ కార్డులు ప్రతీకలుగా నిలుస్తాయని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు మొలుగూరి సదయ్య, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 8, 9, 10, 11 వార్డులకు చెందిన లబ్ధిదారులకు మోత్కులగూడెంలోని రేషన్ దుకాణం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తోందన్నారు. గత పదేళ్ల పాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వివాహమైన కొత్త జంటల పేర్లు, నూతనంగా జన్మించిన చిన్నారుల పేర్లు కార్డుల్లో చేర్చుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందని విమర్శించారు.

తొమ్మిది భద్రతా లక్షణాలతో స్మార్ట్ కార్డులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఆధునిక సాంకేతికతతో స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తోందని తెలిపారు. తొమ్మిది రకాల భద్రతా లక్షణాలతో రూపొందించిన ఈ కార్డుల ద్వారా అవినీతి, దళారుల దోపిడీకి అడ్డుకట్ట పడుతుందని పేర్కొన్నారు. ఇవి కేవలం రేషన్ సరుకులు పొందే పత్రాలు మాత్రమే కాదని, పేదలకు ప్రభుత్వ గుర్తింపుతో పాటు ఆత్మగౌరవాన్ని కల్పించే సాధనాలని అభివర్ణించారు.గతంలో దొడ్డు బియ్యం పంపిణీ కారణంగా వాటిని వినియోగించుకోలేక కొందరు ఇతర అవసరాలకు మళ్లించిన పరిస్థితులు ఉండేవని అన్నారు. ప్రస్తుతం పేద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన సన్నబియ్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం సరఫరా పేదల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 11వ వార్డు కౌన్సిలర్ పొనగంటి విష్ణు, జిల్లా ప్రధాన కార్యదర్శి పొనగంటి రవీందర్, జమ్మికుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, కాంగ్రెస్ నాయకులు శీలం అశోక్, రాజ కొమురయ్య, యేబుషి ఓదెలు, ఉడుగుల మల్లయ్య, కట్ట దేవేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

గోవాలో ఉల్లాసంగా గడిపిన బాల్యమిత్రులు



జోర్దార్ కల్చరల్ డెస్క్:కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన చిన్ననాటి మిత్ర బృందం తమ చిరకాల స్నేహానికి గుర్తుగా గోవా పర్యటనలో ఆనంద క్షణాలను పంచుకున్నారు. జమ్మికుంట పట్టణంలో నాలుగు దశాబ్దాల క్రితం పాఠశాల, కళాశాల విద్యను అభ్యసించిన బాల్యమిత్రులు అనంతర కాలంలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రవేశించి ఇటీవల వరుసగా రిటైర్ అయ్యారు. హమ్ 9 ఏక్ గా ఏర్పడిన ఈ మిత్ర బృందంలో పలువురు వైద్య, నీటిపారుదల, ఆరోగ్య శాఖలలో గెజిటెడ్ స్థాయి ఉద్యోగులుగా పని చేశారు. చిన్నప్పుడు పాఠశాలలో ఏర్పడిన తమ స్నేహ బంధాన్ని శాశ్వతంగా నిలుపుకోవాలనే లక్ష్యంతో గత నాలుగు దశాబ్దాలుగా స్నేహాన్ని అవిచ్ఛిన్నంగా కొనసాగిస్తూ తరచుగా సమావేశమై తమ ఆత్మీయతను పంచుకుంటున్నారు. ఈ క్రమంలో ఇటీవలే ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ చెందిన మిత్రుడు వెంకటేశ్వర్లు ప్రతిపాదన మేరకు బాల్య మిత్రులు తమ ఆత్మీయతను పంచుకోవాలని నిర్ణయించుకొని గోవా పర్యటనను ఎంచుకున్నారు. ఆ పర్యటనలో పలు ఆహ్లాదకరమైన చారిత్రక విశేషాలతో కూడిన ప్రాంతాలను సందర్శించి ఆ వివరాలను జోర్దార్ కల్చరల్ డెస్క్ కు వివరించారు.

యాత్ర నిర్వాహకుడు మాదిరెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. నాలుగు రోజుల గోవా పర్యటనలో వివిధ బీచ్ లు, చర్చ్, దేవాలయాలు, దూద్ సాగర్ వాటర్ ఫాల్, క్రూజ్ షిప్పులను సందర్శించినట్లు తెలిపారు.

బీచ్ లో కేరింతలు

కాలంగూట్, కండోలిం,భాగా,కోకో బీచ్ లలో సాయంత్రం పూట సందర్శకుల సందడి, ఆనందకేరింతలు వర్ణనాతీతం అన్నారు. ముఖ్యంగా యువత జోష్ చూడాలంటే ఈ బీచ్ లలో సాయంత్రం పర్యటించాలని పేర్కొన్నారు. యువత పొందిన అనుభూతులను రిటైర్ అయిన తాము సైతం ఈ సందర్శనలో అనుభవించామని పేర్కొన్నారు. కోకో బీచ్‌లో సముద్ర జలాల్లో బోటులో పయనిస్తూ డాల్ఫిన్లను స్వయంగా చూసామని, అంతే కాకుండా సముద్ర తీరంలో ఒడ్డున ఉన్న సెంట్రల్ జైలు, లైట్ హౌస్, బిలియనీర్ ఇల్లు, అగుడా కోట, ప్రకృతి సిద్ధమైన పచ్చని చెట్లను చూసి ఆహ్లాదం చెందామని పేర్కొన్నారు.

పాత గోవాలో క్రైస్తవ మిషనరీ అయిన సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ భౌతిక అవశేషాలు భద్రపరచబడి ఉన్న బసిలికా ఆఫ్ బామ్ జీసస్ క్రైస్తవ ప్రార్థనా స్థలం సందర్శించారు. నాలుగు శతాబ్దాల క్రితం నిర్మించబడి యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించబడిన ఈ చర్చి నిర్మాణ శైలి అద్భుతంగా ఉంది.

డోనాపౌల జెట్టి వ్యూ పాయింట్ నుండి సముద్రాన్ని వీక్షిస్తే అద్భుతంగా ఉంటుందని, సూర్యాస్తమయాన్ని వీక్షించడానికి ఇక్కడ వందల సంఖ్యలో సందర్శకులు పోటీ పడతారని తెలిపారు.

క్రూజ్ షిప్ లో విహారం

గోవా పర్యాటకులు సాయంత్రం వేళ మండోవి నదిలో క్రూజ్ షిప్పులో విహారించడం అత్యంత ఆహ్లాదకరంగా ఉంటుంది. నిర్వాహకుల ఏర్పాటు చేసిన సంప్రదాయ నృత్యంతో పాటు పర్యాటకులు మ్యూజిక్‌కు అనుకూలంగా చేసే డాన్సులు విశేషంగా ఆకట్టుకున్నాయి.

దేవాలయాల సందర్శన

బాలాజీ టెంపుల్, మంగేషి టెంపుల్ సందర్శనతో గోవాలో బీచ్ లు, పబ్బులు మాత్రమే కాకుండా ఆధ్యాత్మికత కూడా ఉన్నట్టు తెలిసింది.

దూద్ సాగర్ జలపాతం

గోవా యాత్రలో హైలైట్ గా నిలిచిన.. అభయారణ్యంలో వెలసిన ఈ జలపాతం దృశ్యాలు జీవితాంతం గుర్తుంటాయి. ప్రకృతి ఒడిలో వెలసిన ఈ జలపాతంలో మునక ఇచ్చే సంతోషానికి మరి ఏది సాటి రాదు.

హమ్ 9 ఏక్ బృందం సభ్యులు రిటైర్డ్ గెజిటెడ్ వైద్య ఉద్యోగులు శంకర్ రెడ్డి, రవీందర్, రంగా రెడ్డి , గెజిటెడ్ హెడ్మాస్టర్లు రాజిరెడ్డి, సాంబశివ రావు, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వర్లు, బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు గురుమూర్తి, సురేందర్ తో పాటు జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు రఘుపతి రెడ్డి లు ఐదు రోజుల గోవా పర్యటనలో పాల్గొన్నారు.

సాంకేతిక అంకెల ఉచ్చులో ప్రభుత్వ బడులు
బోధనకు దూరమవుతున్న గురువులు

ప్రత్యేక కథనం

1. ఒక చూపులో అసలు సమస్య

పారదర్శకత పేరుతో తెచ్చిన కొత్త అంకెల విధానం బడులలో పనిచేసే ప్రధాన గురువుల మెడకు ఆర్థిక సంకెళ్లుగా మారింది. చదువు చెప్పాల్సిన గురువులు రోజంతా తెర ముందు కూర్చుని లెక్కలు వేస్తూ కాలం వృథా చేస్తున్నారు.

2. నిధుల పంపిణీలో అసమానత - లెక్క తేలని లెక్క

ఇప్పుడు బడులకు ఇచ్చే ఉమ్మడి నిధిలో పెద్ద లోపం ఉంది.

నూరు మంది పిల్లలు ఉన్న బడికి ఇరవై ఐదు వేలు, నూటొక్క మంది ఉన్న బడికి యాభై వేలు ఇస్తున్నారు.

ఒక్క పిల్లాడు పెరిగితేనే నిధి రెట్టింపు అవుతుంది, కానీ నూట యాభై మంది వరకు పెరిగినా అదే యాభై వేలు మాత్రమే ఇస్తున్నారు. దీని వల్ల ఒక్కో పిల్లాడికి వచ్చే నిధి చాలా తక్కువ అవుతోందని గురువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లల సంఖ్యను బట్టి నిధి ఇవ్వాలని వారు కోరుతున్నారు.

3. ఆమోదం కోసం నెలల నిరీక్షణ - ఆగిపోతున్న పనులు

బడిలో చిన్న మరమ్మతు చేయాలన్నా, పలకలు, సుద్దముక్కలు కొనాలన్నా ప్రతి చిల్లర బిల్లుకు పై అధికారి ఆమోదం తప్పనిసరి చేశారు.

ఆమోదం కోసం నెలలు ఎదురు చూడాలి, ఆమోదం వచ్చినా నిధులు ఖాతాలో పడటానికి మళ్ళీ నెలలు పడుతోంది. దీంతో అత్యవసర పనులు కూడా నిలిచిపోతున్నాయి.

4. గురువులను వేధిస్తున్న ఇతర భారాలు

- **మధ్యాహ్న భోజనం, పిల్లల హాజరు, పుస్తకాల పంపిణీ వంటి ప్రతి చిన్న విషయాన్ని అంకెల తెరపై నమోదు చేయాలనే ఒత్తిడి**
- **ప్రతి పనికి వేరు వేరు చోట్ల ప్రవేశం పెట్టి నమోదు చేయాల్సి రావడం**
- **బడి వేళల్లోనే ఈ లెక్కల పనులు చేయాలని ఆదేశించడం వల్ల బోధనకు సమయం లేకుండా పోవడం**

5. గురువులు కోరుతున్న పరిష్కార మార్గాలు

అ) పిల్లల సంఖ్య ఆధారంగా నిధులు: మూస లెక్కను మాని, బడిలో ఉన్న పిల్లల సంఖ్యకు తగినట్లు నిధులు కేటాయించాలి.

ఆ) ఖర్చులో స్వేచ్ఛ: బడి రోజువారీ అవసరాలకు నిధులు వాడుకునే స్వేచ్ఛ ప్రధాన గురువుకు ఇవ్వాలి.

ఇ) చిల్లర బిల్లులకు సడలింపు: చిన్న మొత్తాల బిల్లులకు పై అధికారి ఆమోదం అవసరం లేకుండా, నియమాల ప్రకారం ప్రధాన గురువే నేరుగా సమర్పించే వీలు కల్పించాలి.

ఈ) పేరుతోనే నిధుల విడుదల: ఏ పని కోసం నిధి ఇస్తున్నారో ఆ పేరు మీదనే బడులకు నిధులు చేరాలి.

ఉ) నిధుల సమాచారం ఒకే చోట: నిధుల విడుదల, ఖర్చు వివరాలు అన్నీ ఒకే చోట కనిపించేలా అంకెల పద్ధతిని తేలిక చేయాలి.

ఊ) నిల్వల లెక్కల సరళీకరణ: పాత సరుకులు, మిగిలిపోయిన నిల్వల లెక్కలను తేలికగా సర్దుకునే వీలు ఇవ్వాలి.

ఎ)ప్రాథమిక బడులలో అదనపు గురువుల నియామకం: పిల్లలు ఎక్కువగా ఉన్న ప్రాథమిక బడులలో ఒకరికి మించి గురువులను నియమించాలి.

ఏ) తరగతుల వారీగా హాజరు విధానంలో మార్పు: ప్రతి తరగతికి విడివిడిగా అంకెల హాజరు వేయడం వల్ల పాఠం చెప్పే సమయం వృథా అవుతోంది, దీన్ని సరళతరం చేయాలి.

ఐ) భోజన నిధులలో సరళత: మధ్యాహ్న భోజనం కోసం ప్రతి పైసాకు లెక్క అడగకుండా, ఒకే మొత్తంగా నిధులు ఇచ్చే పద్ధతి తేవాలి.

ఒ) పదోన్నతుల్లో స్పష్టత: ప్రతి ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధాన గురువు, భౌతిక తరగతుల గురువుల కొరతను తీర్చాలి.

6. ముగింపు మాట - బోధనకే పెద్దపీట వేయాలి


ప్రభుత్వ బడుల లక్ష్యం పిల్లలకు నాణ్యమైన చదువు అందించడమే. గురువులను పూర్తిగా లెక్కల పనిలో ముంచితే అసలు లక్ష్యం దెబ్బతింటుంది. అంకెల జాప్యాన్ని తగ్గించి, బడులకు స్వయం అధికారం ఇచ్చి, గురువులను తిరిగి బోధన వైపు నడిపించినప్పుడే ప్రభుత్వ బడులు ముందుకు సాగుతాయనేది విద్యావర్గాల ముక్తకంఠం.



రావుల రాజేశం
కవి రచయిత
వ్యాసకర్త జర్నలిస్ట్

తెలంగాణలో ఐఏఎస్ అధికారుల పనితీరుపై తీవ్ర నిరసన

తెలంగాణలో జిల్లా పాలనాధికారుల తీరుపై తీవ్ర విమర్శలు



- **ప్రజల కోసమా - పదవి కోసమా - మూడేళ్లు దాటినా కదలని కుర్చీల వెనుక మతలబు ఏమిటి**
- **ప్రజావాణి మూగబోయిందా - క్షేత్ర పర్యటన కరువైందా - భారత పరిపాలన సేవా వ్యవస్థ దారి తప్పిందా**

రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పాలన పై ప్రత్యేక సమీక్షా కథనం:

1. ఒకే చోట సుదీర్ఘ పాలన - అందరికీ ఒకే నిబంధన వర్తిస్తోందా:తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో జిల్లా పాలనాధికారులు మూడేళ్లకు పైగా ఒకే జిల్లాలో కొనసాగుతుండటం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా బదిలీలు, నియామకాలపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్ణయం తీసుకుంటుంది. కానీ కొన్ని కుర్చీలు మాత్రం కదలడం లేదు. ఇంతకాలం ఒకే చోట కొనసాగడానికి కారణం ఏమిటి? ఇది ప్రజల కోసమా లేక పదవి కోసమా అనే ప్రశ్న ప్రజల్లో తలెత్తుతోంది.

2. ఫిర్యాదుల పరిష్కారంలో పక్షపాతం - రెండు రకాల కొలమానం:జిల్లా పరిపాలనలో పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారం, ఉద్యోగులపై క్రమశిక్షణ విషయంలో ఒకే రకమైన కొలమానం పాటించడం లేదనే విమర్శ బలంగా ఉంది. కొన్ని ఫిర్యాదులపై వేగంగా కఠిన చర్యలు తీసుకుంటుండగా, మరికొన్ని వ్యవహారాల్లో అదే వేగం కనిపించడం లేదు. వాస్తవాల ఆధారంగా విచారణ జరిపి నిర్ణయం తీసుకోవడం లేదనే భావన ఉద్యోగ వర్గాల్లో నెలకొంది. ఇది అధికార దుర్వినియోగం కాదా అనే అనుమానం వ్యక్తమవుతోంది.

3. రాజకీయాలకు అతీతంగా ఉండాల్సిన వారు పక్షపాతం వైపు:పరిపాలనలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాల్సిన పాలనాధికారులు, అన్ని వర్గాలకూ సమాన ప్రాధాన్యత ఇవ్వకుండా అధికార పక్షం అడుగులకు మడుగులు ఒత్తుతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. ప్రజా ప్రతినిధులతో వ్యవహరించే తీరులో సమతుల్యం లోపిస్తోందని విమర్శలు వస్తున్నాయి.

4. క్షేత్ర పర్యటన కరువు - ప్రభుత్వ ఆశయాలకు తూట్లు: రాష్ట్రంలోని 32 జిల్లాల్లో ప్రభుత్వ ఆశయాలను, ప్రాధాన్యతలను అమలు చేయడంలో పాలనాధికారులు సాధికారిక కృషి చేస్తున్నారా అనే ప్రశ్న తలెత్తుతోంది. క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవడం తగ్గిపోయింది. కార్యాలయానికే పరిమితమై పాలన సాగిస్తున్నారనే ఆరోపణ ఉంది. దీంతో ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయికి చేరడం లేదు.

5. ప్రజావాణి మూగబోయిందా - కార్యక్రమాలు నీరుగారిపోతున్నాయా:ప్రజల నుండి వచ్చే విన్నపాలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాలు చాలా జిల్లాల్లో నీరుగారిపోతున్నాయా అనే అనుమానం వ్యక్తమవుతోంది. విన్నపాలు ఇస్తున్నా పరిష్కారం కావడం లేదని, కేవలం లెక్కల కోసమే కార్యక్రమం నడుస్తోందని ప్రజలు వాపోతున్నారు. ఇది నిజం కాదా అని ప్రశ్నిస్తున్నారు.

6. అవినీతి ఆరోపణలపై నిఘా మౌనం - విశ్వసనీయతకు గండి:మూడేళ్ల పాలనలో కొన్ని జిల్లాల్లో పనితీరు ఘోరంగా ఉన్నా, కొందరు పాలనాధికారులపై అవినీతి ఆరోపణలు వస్తున్నా నిఘా, అవినీతి నిరోధక, వ్యాపార శాఖలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. దీంతో భారత పరిపాలన సేవా వ్యవస్థ విశ్వసనీయతపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోంది.

7. సమీక్ష జరపాలని ప్రజల డిమాండ్:

మూడేళ్లకు పైగా ఒకే జిల్లాలో కొనసాగుతున్న పాలనాధికారుల పనితీరుపై ప్రభుత్వం తక్షణ సమీక్ష నిర్వహించి, స్థానభ్రంశం కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పాలనా వ్యవస్థపై నమ్మకాన్ని తిరిగి నిలబెట్టేందుకు ప్రక్షాళన అవసరమని మేధావులు సూచిస్తున్నారు.

అనారోగ్యంతో ఏసీపీ తండ్రి మృతి

- **కోర్కల్ గ్రామంలో విషాదం.. మృతిపట్ల గ్రామస్థుల సంతాపం**



వీణవంక, జోర్దార్ ప్రతినిధి:వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన పోచయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో మృతి చెందాడు. ఆయన కుమారుడు సార్ల రాజు హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ డిటెక్టివ్ విభాగంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పోచయ్య మృతి విషయం తెలుసుకున్న కోర్కల్ గ్రామస్థులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేసి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మసాలా పూరీ



కావలసిన పదార్థాలు

గోధుమ పిండి: ఒక కప్పు, కారం: రెండు టీస్పూన్లు, పచ్చిమిర్చి ముద్ద: ఒక టీస్పూన్, వాము: అర టీస్పూన్, పసుపు: పావు టీస్పూన్, ధనియాల పొడి: అర టీస్పూన్, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.

తయారీ విధానం

ఒక గిన్నెలో గోధుమపిండి, కారం, ఉప్పు, పచ్చిమిర్చి ముద్ద, వాము, పసుపు, ధనియాల పొడి, ఒక టేబుల్ స్పూన్ గోరువెచ్చని నూనె వేసి బాగా కలపాలి. తగినన్ని నీళ్లు పోసి పిండిని చపాతీ ముద్దలా కలిపి మూతపెట్టి పది నిమిషాలపాటు పక్కనపెట్టాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడిచెయ్యాలి. పిండి మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని చిన్న పూరీల్లా ఒత్తుకుని నూనెలో వేసి.. దోరగా కాల్చుకుంటే వేడివేడి మసాలా పూరీలు సిద్ధం

సర్దార్ అంటే వ్యక్తి కాదు శక్తి

ఉక్కు మనిషిగా కీర్తి గడించాడు
పొందినవాడు,
భారతదేశానికి వెలుగునిచ్చినవాడు!
ధైర్యమే తన బలంగా చేసుకొని,
దేశ ఐక్యతకు కృషి చేసినవాడు!
గుజరాత్ గడ్డపై పుట్టిన నాయకుడు
భారత జాతికి వన్నె తెచ్చిన సర్దారుడు
రాజ్యాలన్నింటినీ ఏకం చేసి,
ఐక్య భారతాన్ని నిర్మించిన ధీరుడు!
గాంధీజీ అడుగుజాడల్లో నడిచి,
స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని,
దేశ సేవకే జీవితాన్ని అంకితం చేసి,
చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన వీరుడు
ప్రపంచం గర్వించేలా నర్మద నది ఒడ్డున అతి
పెద్ద విగ్రహం
స్టాచ్యూ ఆఫ్ యూనిటీ గా
నీరాజనాలు అందుకున్న
మీ ఆశయాలు మాకు ఆదర్శం,
మీ దేశభక్తి మాకు స్ఫూర్తి!
సర్దార్ పటేల్ నీకు వందనం,

కామిడి సతీష్ రెడ్డి
భూపాల్ పల్లి జిల్లా

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

ఉక్కు మనిషి బాటలో చెదిరిన ముక్కల నుండి
చెక్కు చెదరని భారతం

● అక్టోబరు ముప్పై ఒకటి జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వ్యాసం

విభిన్న సంస్కృతులు, ఎన్నో భాషలు, అనేక మతాలు, వేలాది ఆచారాల సువాసనలు కలగలిసిన అద్భుత పూలతోట మన భారతదేశం. ఈ వైవిధ్యంలో ఏకత్వాన్ని సాధించి, కోట్లాది గుండెలను ఒకే దారంలో కట్టి, దేశాన్ని అఖండంగా నిలబెట్టిన మహోజ్వల సంకల్పానికి ప్రతీకే ఈ సమైక్యతా దినోత్సవం. అనేక రాజ్యాలుగా చీలిపోయిన ఉపఖండాన్ని తన ఉక్కు సంకల్పంతో ఒకే తాటపైకి తెచ్చి, నేడు మనం చూస్తున్న గొప్ప భారత గణతంత్ర సౌధానికి బలమైన పునాదులు వేసిన అపర శిల్పి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబరు ముప్పై ఒకటి కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, అది జాతి పౌరుషానికి, సమైక్య భావానికి నిలువెత్తు నివాళి.

నేపథ్యం - చరిత్ర ఏం చెబుతోంది?

వెయ్యి తొమ్మిది వందల నలభై ఏడు ఆగస్టు పదిహేనున స్వతంత్ర సూర్యుడు ఉదయించిన వేళ దేశం ఆనందంతో పాటు పెద్ద చారిత్రక సవాలును ఎదుర్కొంది. ఆంగ్లేయుల కుట్రల ఫలితంగా, శతాబ్దాల పాలనా వైవిధ్యాల కారణంగా భారతదేశం ఐదు వందల అరవైకి పైగా చిన్న చిన్న సంస్థానాలుగా ముక్కలైపోయింది. ఈ పుణ్య భూమిని మళ్ళీ విచ్ఛిన్నం చేయడానికి సరిహద్దుల వెలుపల అనేక శక్తులు ఎదురుచూస్తున్న చీకటి ఘడియలు అవి. అటువంటి క్లిష్ట సమయంలో హిమాలయమంత దృఢ సంకల్పంతో, సముద్రమంత గంభీరతతో అవతరించిన మహాశక్తి సర్దార్ పటేల్. రాజనీతి చతురతను, ఉక్కు క్రమశిక్షణను సరసరాన నింపుకున్న ఆయన రాచరిక సంస్థానాలను సామ, దాన, భేద, దండోపాయాల నడుమ ఒకే తాటిపైకి తెచ్చారు. రక్తం చిందించకుండా, గుండెలను ముడివేస్తూ కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు, గుజరాతు నుండి ఈశాన్య కొండల వరకు ఉన్న విభిన్న సంస్కృతులను, భాషలను ఒకే జాతీయ పతాకం కిందకు చేర్చారు. ఆ రోజు ఆయన చూపిన చతురతే నేటి అఖండ భారతానికి ఊపిరి పోసింది. ఈ మహోన్నత త్యాగానికి నివాళిగా పటేల్ జయంతి రోజైన అక్టోబరు ముప్పై ఒకటిన సమైక్యతా దినంగా జరుపుకోవడం మొదలైంది.

ఈ దినం ఇచ్చే స్ఫూర్తి

చిన్న చిన్న ప్రాంతీయ, కుల, మత భేదాల సరిహద్దులను చెరిపివేసి మనం మొదట, చివరగా భారతీయులమే అనే భావనను ప్రతి పౌరుడి గుండెల్లో మళ్ళీ మళ్ళీ రగిలించే చైతన్య దీపమే ఈ దినం. భిన్నత్వంలో ఏకత్వమే మన బలం, మన బలమే దేశ భవిష్యత్తు అని చాటిచెప్పే ఈ పవిత్ర దినం, మనమందరం జాతి సమైక్యతను కాపాడుకోవడానికి పునరంకితం కావాలని పిలుపునిచ్చే స్ఫూర్తి పతాకం.

నేటి పిలుపు - మన బాధ్యత

సమైక్యత అనేది ఏటా ఒక రోజు చేసుకునే వేడుక మాత్రమే కాదు, అది ప్రతి భారతీయుడి గుండెల్లో నిరంతరం రగిలే దేశభక్తి జ్వాల. పటేల్ గారు తన ఉక్కు సంకల్పంతో వందలాది సంస్థానాలను ఏకం చేసి కలగా మిగిలిన అఖండ భారతాన్ని నిజం చేశారు. ఆ మహనీయుడు మనకందించిన సార్వభౌమాధికారాన్ని, సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి పవిత్ర బాధ్యత. జాతి పురోగతికి ఐక్యతే పునాది. కుల, మత, ప్రాంతీయ విభేదాలను వీడి, విశాల హృదయంతో చేయి చేయి కలిపి నడిచినప్పుడే రక్షణ రంగమైనా, ఆర్థిక రంగమైనా ప్రపంచ వేదికపై భారత్ సగర్వంగా నిలబడుతుంది. మన విభేదాలు మన బలహీనతలు కావు, మన వైవిధ్యమే మన మహా బలం అనే సత్యాన్ని గుండెల్లో నింపుకుని, శాంతి, సమరసత, ప్రగతి పథంలో విశ్వగురువుగా భారతాన్ని నిలిపేందుకు పునరంకితం అవుదాం.



వ్యాసకర్త:
పోగు అశోక్,
తెలంగాణ మనస్తత్వవేత్తల సంఘం అధ్యక్షులు

గ్రామాభివృద్ధి మాటున అక్రమాల పర్వం!

● పంచాయతీల్లో సర్పంచులే గుత్తేదారులా?
● నాణ్యతకు నీళ్లు.. నిధుల ఖర్చుపై నిఘా ఏదీ?

(పెద్దపల్లి జోర్దార్ ప్రతినిధి)గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేయాల్సిన గ్రామ పంచాయతీల్లో కొన్నిచోట్ల అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అభివృద్ధి పనుల పేరుతో నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు కనిపించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల అవసరాలను గుర్తించి పనులు చేపట్టాల్సిన ప్రజాప్రతినిధులు, నిధుల వినియోగంలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పర్యవేక్షణ లోపం.. నాణ్యతకు తిలోదకాలు!

గ్రామాల్లో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, మురుగు కాలువలు, ఇతర అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పనులు నిబంధనల ప్రకారం జరుగుతున్నాయో లేదో పరిశీలించాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. కొన్ని పనులు పూర్తయిన కొద్దికాలానికే దెబ్బతింటున్నాయనే ఆరోపణల నేపథ్యంలో నాణ్యతా ప్రమాణాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

సర్పంచులే గుత్తేదారులైతే.. పర్యవేక్షణ ఎలా?

గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల నిర్వహణపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులే పనుల వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనుల కేటాయింపు నుంచి బిల్లుల చెల్లింపుల వరకు నిబంధనలు పాటిస్తున్నారా? అంచనా వ్యయాలకు అనుగుణంగా పనులు పూర్తవుతున్నాయా? అనే అంశాలపై అధికారులు దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నిధులు ఖర్చు చేస్తున్నా.. అభివృద్ధి ఎక్కడ?

గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు సక్రమంగా వినియోగమవుతున్నాయా? చేపట్టిన పనులకు, చేసిన ఖర్చులకు పొంతన ఉందా? అనే అంశాలపై ప్రజలకు స్పష్టత కల్పించాల్సిన అవసరం ఉంది. పనుల వివరాలు, వ్యయాల లెక్కలను ప్రజలకు అందుబాటులో ఉంచడంతో పాటు, నిధుల వినియోగంపై పారదర్శకత పాటించాలని స్థానికులు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల పర్యవేక్షణతోనే మార్పు!

ప్రజాధనం వృథా కాకుండా చూడటం, అభివృద్ధి పనుల్లో నాణ్యతను నిర్ధారించడం అధికారుల బాధ్యత. నిబంధనల ఉల్లంఘనలపై ఫిర్యాదులు వచ్చినప్పుడు సమగ్ర విచారణ చేపట్టి, తప్పులు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామాల అభివృద్ధి పేరుతో ఖర్చు చేసే ప్రతి రూపాయికి తగిన ఫలితం కనిపించేలా అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఐదేళ్లలో 22,868 మంది ఉపాధ్యాయులకు
పదవీ విరమణ!

● 2027లో అత్యధికంగా 5,118 మంది రిటైర్..
ఖాళీల భర్తీపై పెరుగుతున్న ఆశలు

(హైదరాబాద్ జోర్దార్ ప్రతినిధి)రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల పదవీ విరమణల సంఖ్య ఏటా పెరుగుతోంది. 2026 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,065 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ పొందనున్నారు. వీరిలో జూన్ నెలలోనే అత్యధికంగా 632 మంది పదవీ విరమణ చేశారు. రాబోయే రోజుల్లోనూ పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు ఉద్యోగాల నుంచి తప్పుకోనుండటంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీల అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

ఏడాదివారీగా పరిశీలిస్తే 2024లో 3,514 మంది, 2025లో 4,250 మంది, 2026లో 5,065 మంది ఉపాధ్యాయులు పదవీ విరమణ పొందగా, 2027లో 5,118 మంది, 2028లో 4,921 మంది ఉద్యోగ విరమణ పొందనున్నారు. ఈ లెక్కల ప్రకారం 2024 నుంచి 2028 వరకు ఐదేళ్ల వ్యవధిలో మొత్తం 22,868 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పదవీ విరమణ చేయనున్నారు. ముఖ్యంగా 2027లో అత్యధికంగా 5,118 మంది రిటైర్ కానుండటం గమనార్హం. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధనా సిబ్బంది అందు బాటులో లేకపోవడం వంటి సమస్యలు ఉన్న నేపథ్యంలో, భారీ సంఖ్యలో పదవీ విరమణలు జరగడం విద్యాశాఖకు కీలక సవాలుగా మారనుంది. ఈ నేపథ్యంలో ఏర్పడే ఖాళీలను సకాలంలో భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధనకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.



చైనీస్ ఫుడ్ వండేటప్పుడు పాత్రలపై
మంటలు వస్తాయి.. ఎందుకని..?



మండుతున్న నూడుల్స్ నుంచి మంటలు చెలరేగుతున్నట్లుగా కనిపించే ఫ్రైడ్ రైస్ వరకు.. చైనీస్ రెస్టారెంట్ల వంటగదుల్లో ఆహారం వండేటప్పుడు ఒక్కసారిగా ఎగిసిపడే మంటలను మీరు గమనించే ఉంటారు. వంట చేసే సమయంలో కనిపించే ఈ మంటల వెనుక అధిక వేడి, నూనె, వంట చేసే విధానం వంటి అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి.

చైనీస్ రెస్టారెంట్లలో వంట చేస్తున్నప్పుడు చెఫ్‌లు పెద్ద పెనంలో నూడుల్స్, కూరగాయలు లేదా అన్నాన్ని వేగంగా కలుపుతూ కనిపిస్తారు. అలా కలుపుతున్న సమయంలో ఒక్కసారిగా పెనం చుట్టూ మంటలు ఎగిసిపడతాయి.

ఇది వంటలో భాగంగా కనిపించినప్పటికీ, కేవలం ప్రదర్శన కోసం చేసే పని కాదు. దీని వెనుక ఆసక్తికరమైన శాస్త్రీయ కారణం ఉంది. అసలు ఇలా మంటలు ఎందుకు వస్తాయో నిపుణులు వివరిస్తున్నారు.

కారణమేమిటి..?

దీనికి ప్రధాన కారణం అధిక ఉష్ణోగ్రత, వేడెక్కిన నూనె, శక్తివంతమైన గ్యాస్ పొయ్యిల కలయిక. అనేక రెస్టారెంట్ల వంటగదుల్లో ఉపయోగించే పెద్ద పెనాలు సాధారణంగా మన ఇళ్లలోని పొయ్యిల కంటే చాలా ఎక్కువ ఉష్ణోగ్రతకు వేడెక్కుతాయి.

నూనె బాగా వేడెక్కినప్పుడు అందులో కొంత ఆవిరిగా మారడంతో పాటు చిన్న చిన్న నూనె బిందువులుగా విడిపోతుంది. చెఫ్ ఆహార పదార్థాలను పెనంలో పైకి ఎగరేసి కలిపినప్పుడు ఈ నూనె బిందువులు కూడా పైకి ఎగిసిపడతాయి.

అవి పొయ్యి మంటకు తగిలినప్పుడు ఒక్కసారిగా మంటలు చెలరేగుతాయి. అయితే ఈ మంటలు సాధారణంగా ఒకటి లేదా రెండు సెకన్ల పాటు మాత్రమే కనిపించి వెంటనే ఆగిపోతాయి. ఆ తర్వాత వంట యథావిధిగా కొనసాగుతుంది.

మంట వల్ల ప్రత్యేక రుచి వస్తుందా..?

మంటల వల్లే ఆ పొగ వాసన, ప్రత్యేకమైన రుచి వస్తాయా? అంటే.. కొంతవరకు అవుననే సమాధానం చెప్పవచ్చు. చైనీస్ వంటకాల్లో కనిపించే కొద్దిగా కాలినట్లుగా ఉండే ప్రత్యేకమైన పొగ వాసన, రుచిని వోక్ హే అని పిలుస్తారు. ఇది కాంటనీస్ భాషకు చెందిన పదం. దీని అర్థం సుమారుగా పెనం శ్వాస అని చెప్పవచ్చు. మంచి స్టిర్-ఫ్రై వంటకాల్లో ఇది ఒక ముఖ్యమైన లక్షణంగా భావిస్తారు. అధిక వేడి మీద ఆహార పదార్థాలను చాలా వేగంగా వండినప్పుడు ఈ ప్రత్యేకమైన రుచి ఏర్పడుతుంది. పదార్థాలు త్వరగా వేగి, వాటిలోని తేమ బయటకు వచ్చి ఆవిరిగా మారకుండా, లోపలే మంచి రంగు, రుచిని సంతరించుకుంటాయి.

చిన్న చిన్న నూనె బిందువులు పొయ్యి మంటకు తగిలినప్పుడు వాటి నుంచి వచ్చే సువాసన కూడా ఈ ప్రత్యేకమైన రుచికి కొంత తోడ్పడుతుంది. అలాగే చెఫ్ పెనాన్ని నిరంతరం కదిలిస్తూ ఉండడం కూడా చాలా ముఖ్యం.

ఇలా చేయడం వల్ల పదార్థాలన్నీ సమానంగా ఉడుకుతాయి. వివిధ స్థాయిల వేడికి గురవుతూ ప్రత్యేకమైన రంగు, రుచి, ఆకృతిని పొందుతాయి.

ఇంట్లోనూ ఇలా చేయవచ్చా..?

ఇంట్లోనూ ఇలాంటి రుచిని పొందవచ్చా? అంటే.. అది కొంతవరకు సాధ్యమే. అయితే ఇది అంత సులభం కాదు. రెస్టారెంట్లలో ఉపయోగించే గ్యాస్ పొయ్యిలు చాలా శక్తివంతంగా ఉంటాయి. ఇంట్లో ఉండే సాధారణ పొయ్యిలు అంతటి వేడిని అందించలేవు. అందుకే రెస్టారెంట్లలో తయారయ్యే వంటకాలకు, ఇంట్లో చేసుకునే వంటకాలకు రుచిలో కొంత తేడా ఉంటుంది. అయినప్పటికీ ఇంట్లోనూ ఇలాంటి రుచిని కొంతవరకు పొందవచ్చు. ఇందుకోసం ముందుగా పెనాన్ని బాగా వేడిచేయాలి. ఆహార పదార్థాలను ఒకేసారి ఎక్కువ మొత్తంలో కాకుండా కొద్దికొద్దిగా వేసి వండాలి. పెనంలో పదార్థాలు ఎక్కువగా పేరుకుపోకుండా చూసుకోవాలి.

ఎందుకంటే ఒకేసారి ఎక్కువ పదార్థాలు వేయడం వల్ల పెనం ఉష్ణోగ్రత తగ్గిపోతుంది. దీంతో ఆహార పదార్థాలు త్వరగా వేగి, మంచి రంగు, రుచిని పొందడం కష్టమవుతుంది.

అయితే ఒక విషయం మాత్రం గుర్తుంచుకోవాలి. కావాలనే మంటలు సృష్టించడానికి ప్రయత్నించకూడదు. నూనెను మంట వైపు విసరడం చాలా ప్రమాదకరం. దీనివల్ల అదుపు చేయలేని విధంగా నూనెకు మంటలు అంటుకుని పెద్ద ప్రమాదం సంభవించే అవకాశాలు ఉంటాయి.

కాబట్టి తదుపరిసారి చైనీస్ రెస్టారెంట్లో పెద్ద పెనం నుంచి మంటలు ఎగిసిపడడం చూసినప్పుడు, అది కేవలం వంటగదిలో చేసే ప్రదర్శన మాత్రమే కాదని, దాని వెనుక వేడి, నూనె, వంట చేసే పద్ధతికి సంబంధించిన శాస్త్రీయ కారణాలు ఉన్నాయని గుర్తుంచుకోవడం మంచిది

డిప్రెషన్‌కు అందరికీ ఒకేలాంటి చికిత్స
పనిచేయదు....అధ్యయనంలో వెల్లడి..



శరీరంలోని జీవ గడియారానికి సంబంధించిన సమస్యల వల్ల వచ్చే డిప్రెషన్‌ను సర్కేడియన్ డిప్రెషన్ అంటారు. క్రమం లేని నిద్ర విధానాలు, కాలానుగుణంగా మారే లక్షణాలు, నిద్రకు సంబంధించిన సమస్యలు ఈ రకమైన డిప్రెషన్‌తో ముడిపడి ఉంటాయి. తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం ఈ కొత్త రకం డిప్రెషన్‌ను గుర్తించింది. మన శరీరంలో 24 గంటల పాటు పనిచేసే అంతర్గత జీవ గడియారంతో దీనికి సంబంధం ఉంటుంది. ది బ్రిటిష్ జర్నల్ ఆఫ్ సైకియాట్రీలో ప్రచురితమైన ఈ అధ్యయనంలో, తీవ్రమైన డిప్రెషన్‌ను జీవ సంబంధిత, వైద్యపరమైన, జన్యుపరమైన లక్షణాల ఆధారంగా ప్రత్యేకమైన సర్కేడియన్ రకంగా వర్గీకరించవచ్చా అనే అంశాన్ని పరిశోధించారు. ఆస్ట్రేలియన్ జెనెటిక్స్ ఆఫ్ డిప్రెషన్ అధ్యయనానికి చెందిన సమాచారాన్ని ఉపయోగించి, డిప్రెషన్‌తో బాధపడుతున్న 10 వేల మందికి పైగా వ్యక్తులపై వైద్యపరమైన, జన్యుపరమైన విశ్లేషణ నిర్వహించారు.

చాలామందిలో సాధారణ యాంటీడిప్రెసెంట్ మందులు ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు. ఎందుకంటే ఈ మందులు అందరిలోనూ డిప్రెషన్ ఒకే విధంగా ఉంటుందనే భావనతో పనిచేసాయి. అయితే సర్కేడియన్ రకానికి చెందిన డిప్రెషన్‌లో నిద్ర విధానాలు, శరీర జీవ గడియారంలో మార్పులు, కాలానుగుణ సమస్యలు కీలక పాత్ర పోషిస్తాయని పరిశోధకులు గుర్తించారు. ఈ రకమైన డిప్రెషన్ లక్షణాలు, జన్యుపరమైన అంశాలు ఇతర రకాలతో ఎలా భిన్నంగా ఉంటాయో తెలుసుకోవడమే అధ్యయనం లక్ష్యం. ఈ అధ్యయనంలో పాల్గొన్న వారిలో దాదాపు నాలుగో వంతు మందికి సర్కేడియన్ డిప్రెషన్ ఉన్నట్లు గుర్తించామని, వీరిలో తీవ్రమైన, పదేపదే వచ్చే లేదా దీర్ఘకాలిక డిప్రెషన్‌తో బాధపడేవారు కూడా ఉన్నారని పరిశోధకురాలు ఎమిలియానా టోనిని వెల్లడించారు.

సర్కేడియన్ డిప్రెషన్ లక్షణాలు..

ఈ రకమైన డిప్రెషన్ ఉన్నవారిలో నిద్ర, మేల్కొనే సమయాలకు సంబంధించిన కొన్ని ప్రత్యేక లక్షణాలు కనిపిస్తాయి. అవి.. ఉదయం వేళల్లో విపరీతమైన అలసట, డిప్రెషన్ సమయంలో సాధారణం కంటే ఎక్కువసేపు నిద్రపోవడం, రాత్రిపూట ఆలస్యంగా నిద్రపోయే అలవాటు, నిద్రలో మధ్య సమయం ఆలస్యంగా ఉండడం, సామాజిక జీవనశైలికి అనుగుణంగా నిద్ర సమయాలు లేకపోవడం, కాలానుగుణంగా వ్యాధి లక్షణాలు మారుతూ ఉండడం. డిప్రెషన్ అనేది అందరిలోనూ ఒకే విధంగా ఉండే వ్యాధి కాదని, దాని వివిధ రకాల లక్షణాలను అర్థం చేసుకోవడం ద్వారా బాధితులకు సరైన చికిత్సను ముందుగానే అందించవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

ఇతర రకాల డిప్రెషన్‌తో పోలిస్తే సర్కేడియన్ డిప్రెషన్ ఉన్నవారిలో కొన్ని ప్రత్యేక లక్షణాలు కనిపించాయి. వీరి సగటు వయసు సుమారు 18.7 సంవత్సరాలు ఉండగా, ఇతర రకాల డిప్రెషన్ ఉన్నవారిలో ఇది 23.2 సంవత్సరాలుగా నమోదైంది. ఈ రకమైన డిప్రెషన్ ఎక్కువగా మహిళల్లో కనిపించింది. మొత్తం కేసుల్లో దాదాపు 80 శాతం మంది మహిళలే ఉన్నారు. అలాగే వీరిలో వ్యాధి చిన్న వయసులోనే ప్రారంభమయ్యే అవకాశం ఉంది. వైద్యపరంగా కూడా ఈ రకం డిప్రెషన్ తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనం గుర్తించింది. బైపోలార్ వ్యాధిలో కనిపించే లక్షణాలను పోలిన హైపోమానియా లేదా మానియా లక్షణాలు, మానసిక భ్రాంతులకు సంబంధించిన అనుభవాలు, ఆత్మహత్య ఆలోచనలు, వాటి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అలసట వంటి శారీరక సమస్యలతోపాటు మానసిక లక్షణాలు కూడా ఎక్కువగా కనిపిస్తాయి.

చికిత్సకు స్పందనలో తేడాలు..

సర్కేడియన్ డిప్రెషన్ ఉన్నవారిలో సాధారణంగా ఉపయోగించే కొన్ని యాంటీడిప్రెసెంట్ మందులు తక్కువ ప్రభావాన్ని చూపుతున్నట్లు అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా సెరోటోనిన్ స్థాయిలపై పనిచేసే ఎస్ఎస్ఆర్ఐ, ఎస్ఎన్ఆర్ఐ తరహా మందులు ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదని బాధితులు తెలిపినట్లు పరిశోధకులు పేర్కొన్నారు. మరోవైపు శరీర జీవ గడియారానికి సంబంధించిన మెదడు వ్యవస్థలను లక్ష్యంగా చేసుకునే ప్రవర్తనా, వైద్య చికిత్సలకు వీరు మెరుగ్గా స్పందించే అవకాశం ఉంది. వీటిలో మెలటోనిన్, మెలటోనిన్‌పై పనిచేసే యాంటీడిప్రెసెంట్ మందులు, కాంతి చికిత్స వంటివి ఉన్నాయి. ఈ రకమైన డిప్రెషన్ ఉన్నవారికి సాధారణంగా మొదట సూచించే మందులు ఎందుకు ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదో అర్థం చేసుకోవడానికి ఈ పరిశోధన ఉపయోగపడుతుంది.

బ్రెయిన్ అండ్ మైండ్ సెంటర్ సహ సంచాలకుడు, మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ ఇయాన్ హికీ మాట్లాడుతూ, యువతలో సర్కేడియన్ డిప్రెషన్‌ను గుర్తించకపోవడం వల్ల ప్రారంభ దశలోనే చికిత్స విఫలమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, మందుల వల్ల దుష్ప్రభావాలు కూడా పెరుగుతున్నాయని వివరించారు. చాలా మంది యువతకు మొదట ఎస్ఎస్ఆర్ఐ మందులనే సూచిస్తున్నారని, అయితే కనీసం నాలుగో వంతు మందికి జీవ గడియారాన్ని లక్ష్యంగా చేసుకునే వైద్య, ప్రవర్తనా చికిత్సలు మెరుగైన ఫలితాలను అందిస్తాయని ఆయన పేర్కొన్నారు. సర్కేడియన్ డిప్రెషన్ అనేది కేవలం నిద్రకు సంబంధించిన కొన్ని సమస్యల సమాహారం మాత్రమే కాదని,

వైద్యపరంగా, జీవశాస్త్రపరంగా ప్రత్యేకమైన డిప్రెషన్ రకమని ఈ అధ్యయనం స్పష్టం చేసింది

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీత అంతం - మా పంతం
శనివారం,
అక్టోబర్ 31 2026

తొలి 4 ఇన్నింగ్స్‌ల్లో 659 పరుగులు



100 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టిన చిన్మయ్ సుతార్..!కొద్ది రోజుల క్రితం చిన్మయ్ సుతార్ రంజీ ట్రోఫీ చరిత్రలోనే అరుదైన ఘనత సాధించాడు. నాగాలాండ్‌పై 517 బంతులు ఎదుర్కొని అజేయంగా 400 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో 46 ఫోర్లు, 7 సిక్సర్లు ఉన్నాయి. రంజీ ట్రోఫీలో 400 పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా సుతార్ చరిత్రలో నిలిచాడు215 బంతుల్లో 125 పరుగులు..400 పరుగుల భారీ ఇన్నింగ్స్ తర్వాత కూడా సుతార్ జోరు తగ్గలేదు. నడియాడ్‌లో మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో 215 బంతులు ఎదుర్కొని 12 ఫోర్ల సాయంతో 125 పరుగులు చేశాడు. ఇది అతని వరుసగా రెండో శతకం కావడం విశేషం.విల్ పోన్స్‌ఫోర్డ్‌ను వెనక్కి నెట్టిన సుతార్..తొలి నాలుగు ఫస్ట్ క్లాస్ ఇన్నింగ్స్‌ల్లో సుతార్ ఏకంగా 659 పరుగులు చేశాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ విల్ పోన్స్‌ఫోర్డ్ (దీఅఙ్ఞశ్రీ ఙ్ఞాశీఅంటశీతీఎ) పేరిట ఉన్న శతాబ్దం నాటి రికార్డును అధిగమించాడు. పోన్స్‌ఫోర్డ్ తన తొలి నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 616 పరుగులు చేశాడు.రంజీలో అత్యధిక స్కోరు ఇంకా భౌసాహెబ్ నింబాల్కర్ పేరిటే..

రంజీ ట్రోఫీలో అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు మహారాష్ట్రకు చెందిన భౌసాహెబ్ నింబాల్కర్ (పేరిట ఉంది. 1948-49 సీజన్‌లో కఠియావార్‌పై ఆయన అజేయంగా 443 పరుగులు చేశాడు. సుతార్ 400 పరుగులతో ఈ జాబితాలో ప్రత్యేక స్థానం సంపాదించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 400 పరుగులు చేసిన పదో బ్యాటర్‌గా కూడా నిలిచాడు.

అవకాశం దక్కగానే రికార్డుల మోత..

చిన్మయ్ సుతార్ ముంబై క్రికెట్ సర్క్యూట్‌లో ఎదిగిన బ్యాటర్. అయితే ఎర్ర బంతి క్రికెట్‌లో ముంబై తరఫున రెగ్యులర్ అవకాశాలు రాకపోవడంతో 2026-27 సీజన్‌కు ముందు మిజోరం జట్టులో చేరాడు. ఫస్ట్ క్లాస్ అరంగేట్రంలో మణిపూర్‌పై 35, 99 పరుగులు చేశాడు. 99 వద్ద రనౌట్ కావడంతో సెంచరీ

ఒక్క సిక్స్ కూడా కొట్టకుండా 167 పరుగులు.



శ్రీలంక బౌలర్లపై బెన్ డకెట్ ఆరంభం నుంచే ఆధిపత్యం చూపించాడు. గద్దాఫీ స్టేడియంలో 132 బంతులు ఎదుర్కొని ఏకంగా 167 పరుగులు చేశాడు. భారీ సిక్సర్లపై ఆధారపడకుండా బౌండరీలతోనే పరుగుల వరద పారించాడు.

కెట్ ఇన్నింగ్స్‌లో అత్యంత ఆసక్తికరమైన విషయం ఇదే. అతని బ్యాట్ నుంచి 24 ఫోర్లు వచ్చాయి. అయితే ఒక్క సిక్స్ కూడా నమోదు కాలేదు. సిక్స్ లేకుండానే 167 పరుగులు సాధించిన ఇంగ్లండ్ ఆటగాడిగా డకెట్ ప్రత్యేక రికార్డు సృష్టించాడు.సిక్సర్ లేకుండా భారీ వన్డే స్కోర్లు సాధించిన ఆటగాళ్ల జాబితాలో బెన్ డకెట్ తన స్థానాన్ని మరింత ప్రత్యేకంగా మార్చుకున్నాడు. ఈ జాబితాలో ఆండ్రూ స్ట్రాస్, సచిన్ టెండూల్కర్, బ్రియాన్ లారా, హషీమ్ ఆమ్లా వంటి దిగ్గజాలు ఉన్నారు. అయితే సిక్స్ లేకుండా అత్యధిక వన్డే స్కోరు రికార్డు మాత్రం 2016లో 173 పరుగులు చేసిన డేవిడ్ వార్నర్ పేరిట ఉంది.సిక్సర్ లేకుండా భారీ వన్డే స్కోర్లు సాధించిన ఆటగాళ్ల జాబితాలో బెన్ డకెట్ తన స్థానాన్ని మరింత ప్రత్యేకంగా మార్చుకున్నాడు. ఈ జాబితాలో ఆండ్రూ స్ట్రాస్, సచిన్ టెండూల్కర్, బ్రియాన్ లారా, హషీమ్ ఆమ్లా వంటి దిగ్గజాలు ఉన్నారు. అయితే సిక్స్ లేకుండా అత్యధిక వన్డే స్కోరు రికార్డు మాత్రం 2016లో 173 పరుగులు చేసిన డేవిడ్ వార్నర్ పేరిట ఉంది.లాహోర్‌లో బెన్ డకెట్‌కు ప్రత్యేకమైన రికార్డు ఉంది. ఈ మైదానంలో ఇప్పటివరకు నాలుగు వన్డేలు ఆడిన అతను ఏకంగా మూడు సెంచరీలు సాధించాడు. దీంతో లాహోర్‌లో అత్యధిక వన్డే సెంచరీలు సాధించిన విదేశీ ఆటగాడిగా నిలిచాడు.బెన్ డకెట్ వన్డే కెరీర్‌లో ఇది ఆరో సెంచరీ. ఇందులో మూడు శతకాలు లాహోర్ గద్దాఫీ స్టేడియంలోనే రావడం విశేషం. అంతేకాదు, ఈ సిరీస్‌లో అతను వరుసగా రెండో సెంచరీ సాధించాడు. దీంతో ఇంగ్లండ్ బ్యాటింగ్‌లో డకెట్ కీలక ఆటగాడిగా మరోసారి తన సత్తా చాటాడు.బెన్ డకెట్ వన్డే కెరీర్‌లో ఇది ఆరో సెంచరీ. ఇందులో మూడు శతకాలు లాహోర్ గద్దాఫీ స్టేడియంలోనే రావడం విశేషం. అంతేకాదు, ఈ సిరీస్‌లో అతను వరుసగా రెండో సెంచరీ సాధించాడు. దీంతో ఇంగ్లండ్ బ్యాటింగ్‌లో డకెట్ కీలక ఆటగాడిగా మరోసారి తన సత్తా చాటాడు.

ఒకట్రెండు కాదు.. షఫాలీ, స్మృతిల వేటకు ఎన్ని రికార్డులు బద్దలయ్యాయో తెలుసా..?



జింబాబ్వేపై రెండో టీ20లో 9 వికెట్ల ఘన విజయం సాధించిన భారత మహిళల జట్టు పలు అరుదైన రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. షఫాలీ వర్మ 55 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో 2026లో అత్యధిక టీ20 అంతర్జాతీయ పరుగుల రికార్డు సృష్టించగా, స్మృతి మంధాన కూడా 821 పరుగులతో ప్రత్యేక జాబితాలో నిలిచింది. భారత్ వరుసగా 10 టీ20 విజయాలు సాధించి మరో కొత్త రికార్డు నమోదు చేసింది.షఫాలీ వర్మకు అగ్రస్థానం.. మంధాన కూడా టాప్‌లో..జింబాబ్వేపై కేవలం 25 బంతుల్లో 55 పరుగులు చేసిన షఫాలీ వర్మ 2026 క్యాలెండర్ ఇయర్‌లో టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 922 పరుగులకు చేరుకుంది. దీంతో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు చేసిన మహిళా బ్యాటర్‌గా నిలిచింది.ఈ జాబితాలో దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ 824 పరుగులతో రెండో స్థానంలో ఉంది. భారత స్టార్ స్మృతి మంధాన 821 పరుగులతో మూడో స్థానంలో నిలిచింది. హాంకాంగ్‌కు చెందిన నటాషా మైల్స్ 800 పరుగులు చేయగా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ఈషా ఓజా 2025లో 779 పరుగులు చేసింది. హాంకాంగ్ బ్యాటర్ యాస్మిన్ దస్వానీ కూడా 2026లో 779 పరుగులు సాధించింది.భారత్‌కు వరుసగా 10 టీ20 విజయాలు.జింబాబ్వేపై విజయం భారత మహిళల జట్టుకు టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా 10వ విజయం. 2026లో మొదలైన ఈ విజయాల పరంపర కొనసాగుతోంది.ఇంతకుముందు భారత్ వరుసగా 7 విజయాలు 2018లో సాధించింది. 2012-13, 2016-18, 2019-20, 2025-26 మధ్య ఆరేసి వరుస విజయాల రికార్డులు ఉన్నాయి.2026లో భారత్‌కు 17 టీ20 విజయాలు..ఒక క్యాలెండర్ ఇయర్‌లో భారత్ సాధించిన అత్యధిక టీ20 అంతర్జాతీయ విజయాల రికార్డు కూడా 2026లో నమోదైంది. ఈ ఏడాది భారత మహిళల జట్టు 17 విజయాలు సాధించింది. 2018లో 16 విజయాలు, 2024లో 15 విజయాలు సాధించిన రికార్డులు గతంలో ఉన్నాయి.వరుస ఓటములతో జింబాబ్వే..వరోవైపు జింబాబ్వే మహిళల జట్టుకు ఇది వరుసగా 22వ టీ20 అంతర్జాతీయ ఓటమి. 2025లో మొదలైన ఈ పరాజయాల పరంపర ఇంకా కొనసాగుతోంది.ఈ జాబితాలో ఎస్వాటిని 26 వరుస ఓటములతో అగ్రస్థానంలో ఉంది. మంగోలియా కూడా 2023-26 మధ్య 26 వరుస ఓటములు ఎదుర్కొంది. లెసోతో 20, బల్గేరియా 20 వరుస ఓటములతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.సిక్సర్లలో షఫాలీ, మంధాన ఆధిపత్యం.భారత మహిళల టీ20 అంతర్జాతీయ చరిత్రలో అత్యధిక సిక్సర్లు

బంగారం కొనేవారికి బిగ్ అలర్ట్.. ధరల్లో స్వల్ప మార్పులు..



బంగారం, వెండి కొనుగోలు దారులకు ఊహించని పరిణామం ఎదురైంది. గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పట్టిన బంగారం, వెండి ధరలు ఇప్పుడు మళ్లీ పుంజుకుంటున్నాయి. డాలర్ విలవ మారకం, అంతర్జాతీయ ఉద్రిక్తుల కారణంగా ఈ మార్పులు చోటుచేసుకుంటున్నట్టు విశ్లేషనకులు చెబుతున్నారు. అక్టోబర్ 24తో పోల్చుకుంటే అక్టోబర్ 25న ఆదివారం ఉదయం 6గంటలకు తులం బంగారం ధరపై రూ.100 వరకు పెరిగింది. శనివారం 24 క్యారట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,42,470 దీనిపై రూ.100 పెరిగి ఆదివారం తులం ధర రూ.1,42,580కి చేరింది.ప్రధాన నగరాల్లో ధరల వివరాలు:

హైదరాబాద్‌లో 24 క్యారె 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,580 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,700 వద్ద కొనసాగుతోంది.విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,580 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,700 వద్ద కొనసాగుతోంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,730 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,850 వద్ద కొనసాగుతోంది.ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,580 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,700 వద్ద కొనసాగుతోంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,580 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,700 వద్ద కొనసాగుతోంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,42,580 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,30,700 వద్ద కొనసాగుతోంది.వెండి ధరలు ఇలాఇక వెండి విషయానికొస్తే.. ప్రస్తుతం దేశీయ మార్కెట్‌లో కేజీ వెండి ధర రూ.2,20,000గా ఉండగా అక్టోబర్ 24 శనివారం రోజు కిలో వెండి ధర రూ.2,19,900 వద్ద ట్రేడవుతోంది

రైతులకు కేంద్రం గుడ్ న్యూస్.. నేడు అకౌంట్లోకి రూ.2 వేలు.. మీకు పడతాయో లేదో ఇలా చెక్ చేసుకోండి..



దేశవ్యాప్తంగా రైతుల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. రైతులందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పీఎం కిసాన్ నిధులను శుక్రవారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తోంది. ఈ మేరకు గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో జరగనున్న కార్యక్రమంలో ప్రధాని మోదీ స్వయంగా ఈ సొమ్మును రిలీజ్ చేయనున్నారు. 24వ విడత కింద ఒకేసారి రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేడు రూ.2 వేలు జమ కానున్నాయి. రైతులు ఈ నిధుల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తుండగా.. ఇప్పుడు మరికొన్ని గంటల్లో వారి నిరీక్షణకు తెరపడనుంది. మొత్తం 93.4 మిలియన్ల మంది రైతులకు రూ.18,680 కోట్లు విడుదల చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ పథకం కింద మొత్తం రూ.4.47 లక్షల కోట్లు లబ్దిదారులకు అందించారు. గత విడతతో పోలిస్తే ఈ సారి అనర్హులుగా తేలిన 10 లక్షల మందిని లబ్దిదారుల జాబితా నుంచి తొలగించారు.-పీఎం కిసాన్ అధికారిక వెబ్ సైట్ ను సందర్శించాలి -హోమ్ పేజీలో ఫార్మర్స్ కార్నర్ విభాగంలో యువర్ స్టేటస్ అనే ఆప్షన్ ఎంచుకోవాలి -మీ పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్ నెంబర్, క్యాప్చా నమోదు చేయాలి -అనంతరం గెట్ ఓటీపీపై క్లిక్ చేయాలి -పీఎం కిసాన్‌లో రిజిస్టర్ అయిన మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ నమోదు చేయాలి-నంతరం గెట్ డీటైల్స్‌పై క్లిక్ చేయాలి -మీపీఎం కిసాన్ స్టేటస్ అక్కడ కనిపిస్తుంది-అందులో 24వ ఇన్‌స్టాల్‌మెంట్ ఆప్షన్ ఎంచుకోవాలి-దీంతో మీకు డబ్బులు అందుతాయా.. లేదా అనేది అక్కడ చూసుకోవచ్చుకేవైసీ తప్పనిసరిఅయితే పీఎం కిసాన్ నగదు అందుకోవాలంటే తప్పనిసరిగా కేవైసీ పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. మీరు పీఎం కిసాన్ మొబైల్ యాప్ లేదా పోర్టల్ ద్వారా స్వయంగా చేసుకుంటే ఎలాంటి ఛార్జీ ఉండదు. అయితే కామన్ సర్వీస్ సెంటర్లను సంప్రదించి ఈ ప్రక్రియను పూర్తి చేయాలంటే రూ.15 సేవా రసుము చెల్లించాల్సి ఉంటుంది. పీఎం కిసాన్ ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవాలంటే ఖచ్చితంగా ఆధార్ కార్డ్ నెంబర్, మొబైల్ మీ దగ్గర ఉంచుకోవాలి. ఈ వివరాలు నమోదు చేసి ఆధార్ ఫేస్ ఆర్డీ యాప్ ద్వారా మీ ముఖం స్కాన్ చేస్తే సరిపోతుంది. నిమిషాల్లోనే కేవైసీ ప్రక్రియ పూర్తమవుతుంది. ఇది పెండింగ్‌లో ఉంటే పీఎం కిసాన్ నగదు అందవు. మళ్లీ పూర్తి చేసుకున్న తర్వాతనే జమ అవుతాయని కేంద్రం తెలిపింది.

ఎస్బీఐ క్రెడిట్ కార్డు వాడేవారికి షాకింగ్ న్యూస్..



ఎస్బీఐ క్రెడిట్ కార్డు వాడేవారికి షాకింగ్ న్యూస్. క్రెడిట్ కార్డు ట్రాన్సాక్షన్లకు సంబంధించి డిసెంబర్ 1 నుంచి కొత్త నిబంధనలు తీసుకురానుంది. కొన్ని ట్రాన్సాక్షన్లకు అదనపు ఛార్జీలు విధించనుంది. పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లు, ట్రావెల్ ఛార్జీలు, యుటిలిటీ బిల్లుల లావాదేవీలపై 1 శాతం అదనపు ఛార్జీలు విధించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు సేవా రుసుంల్లో కీలక మార్పులు చేసింది. రూ.30 వేలు దాటి ట్రాన్సాక్షన్లు చేస్తే ఈ ఛార్జీలు వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఎస్బీఐ క్రెడిట్ కార్డులు వాడేవారు ముందుగానే ఈ చార్జీల గురించి అవగాహన కలిగి ఉండాలి. అప్పుడే ట్రాన్సాక్షన్లు చేసేటప్పుడు జాగ్రత్త పడవచ్చు. ఏయే కార్డులపై ఇవి ప్రభావితం చూపనున్నాయి? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.అదనపు ఛార్జీల బాదుడుచాలామంది పెట్రోల్ బంకుల్లో క్రెడిట్ కార్డు ద్వారా ట్రాన్సాక్షన్లు చేస్తూ ఉంటారు. ఇక ట్రాన్స్‌పోర్ట్ లాంటి యుటిలిటీ బిల్లుల చెల్లింపు కోసం కూడా క్రెడిట్ కార్డు ఉపయోగిస్తుంటారు. ఇక నుంచి వీటికి రూ.30 వేలు దాటి చేస్తే అదనంగా 1 శాతం ఛార్జీలు పడతాయి. పెట్రోల్, డీజిల్ కోసం ఎక్కువ ఖర్చు పెట్టేవారిపై దీని ప్రభావం పడనుంది. అక్టోబర్ 27వ తేదీన ఛార్జీలకు సంబంధించి ఎస్బీఐ నోటీస్ జారీ చేయగా.. డిసెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. ఒక బిల్లింగ్ సైకిల్‌లో ఫ్యూయల్ ట్రాన్సాక్షన్ రూ.50 వేలు దాటితే 1 శాతం అదనపు ఛార్జీలు పడతాయి. అంటే రూ.55 వేలు దాటితే రూ.550 ఛార్జీ పడనుండగా.. రూ.75 వేలు దాటితే రూ.750 పడుతుందని చెప్పవచ్చు. ఎంసీసీ 5172, 5541,5542,5983 కింద గుర్తించిన పెట్రోల్, డీజిల్ కొనుగోళ్ల ట్రాన్సాక్షన్లు ఒక బిల్లింగ్ సైకిల్‌లో రూ.50 వేలు దాటితే మొత్తం ఫ్యూయల్ ఖర్చుపై 1 శాతం ట్యాక్స్ పడుతుందని ఎస్బీఐ తెలిపింది.ఇక ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీలకు రూ.30 వేలు దాటితే 1 శాతం రుసుంలు విధిస్తారు. రూ.30 వేలు దాటిన ప్రతీ ట్రాన్సాక్షన్‌కు ఇవి వర్తిస్తాయి. అంటే రూ.35 వేల ట్రాన్సాక్షన్ చేస్తే రూ.350 అదనంగా ఛార్జీలు పడతాయి. ముఖ్యంగా ఇంధన కొనుగోళ్లు, రవాణా ఛార్జీల కోసం క్రెడిట్ కార్డు వాడేవారిపై ఇవి ప్రభావితం చూపనున్నాయి. దీంతో క్రెడిట్ కార్డు ఉపపయోగించేవారు వీటి గురించి ముందుగానే అవగాహన కలిగి ఉండటం మంచిదని చెప్పవచ్చు. ఇవి తెలుసుకోకుండా లావాదేవీలు చేస్తే అదనపు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది

‘డియర్ ఆస్ట్రోనాట్’ మంచి ప్రయోగం.. గొప్ప సినిమాగా నిలుస్తుంది



యువన్‌కృష్ణ ఎంటర్‌టైన్‌మెంట్స్, మనస్విని భాగ్యరాజ సమర్పణలో కార్తీక్ భాగ్యరాజ రచన, దర్శకత్వంలో రూపొందిన చిత్రం ‘డియర్ ఆస్ట్రోనాట్’. ఈ చిత్రంలో సౌమిత్, శ్రేయసి సేన్, కమల్ కామరాజు, గీతా భాస్కర్, చైత్ర ముఖ్య పాత్రలను పోషించారు. ఈ మూవీని నవంబర్ 20న విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో గురువారం నాడు సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ క్రమంలో నిర్వహించిన సాంగ్ లాంచ్ ఈవెంట్‌కి సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో.. శేఖర్ కమ్ముల మాట్లాడుతూ .. “ఆస్ట్రోనాట్ అవ్వాలనే కోరిక ఉండటం, ఆ కోరిక చుట్టూ కథను తీయడం బాగుంది. ఈ అమ్మాయి కూడా చక్కగా నటించింది. ఇది చాలా మంచి ప్రయోగం. ఎవరైనా సరే ఎంత పెద్ద కలలైనా కనొచ్చు, వాటిని సాకారం చేసుకోవచ్చు అనే గొప్ప సందేశాన్ని ఇచ్చేలా సినిమాని రూపొందించారు. టెక్నికల్‌గా ఈ చిత్రం ఎంతో క్వాలిటీగా ఉందనిపిస్తోంది. ఇదొక గొప్ప సినిమాగా నిలుస్తుంది. ఈ మూవీ నవంబర్ 20న రిలీజ్ కాబోతోంది. అందరూ తప్పకుండా చూడండి’ అని అన్నారు.కమల్ కామరాజ్ మాట్లాడుతూ .. “డియర్ ఆస్ట్రోనాట్’ లాంటి చిత్రాన్ని తెర మీదకు తీసుకు రావడమే గొప్ప సాహసం. కథకు ప్రాధాన్యమున్న చిత్రమిది. ఓ అమ్మాయి, వారి భావోద్వేగాలను చూపించే సినిమా. కలలు కంటే సాకారం అవుతాయా? లేదా? అన్నది మనకు తెలీదు. కానీ పెద్ద కలలు కనాలి, వాటిని సాకారం చేసుకోవాలని చెప్పే గొప్ప సందేశంతో ఈ మూవీని తీశారు. అందరికీ స్ఫూర్తినిచ్చే చిత్రం. కథ విన్నప్పుడే అందరికీ ఈ సినిమా నచ్చుతుందని అనుకున్నాను’ అని అన్నారు. నటి శరణ్య ప్రదీప్ మాట్లాడుతూ .. ‘శేఖర్ కమ్ముల గారి వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నాను. భాగ్యరాజా గారు నన్ను నమ్మి ఈ అవకాశాన్ని ఇచ్చారు. సౌమిత్ గారు అద్భుతంగా నటించారు. ఆకాశ్, అంజలికి ఆల్ ది బెస్ట్. నవంబర్ 20న ఈ చిత్రం రాబోతోంది. ఇందులో అన్ని రకాల అంశాలుంటాయి. అందరూ చూడండి’ అని అన్నారు. శ్రేయసి సేన్ మాట్లాడుతూ .. “డియర్ ఆస్ట్రోనాట్’ చిత్రంలో అందమైన ప్రేమ కథ ఉంటుంది. అందరినీ ఆకట్టుకునేలా ఈ సినిమా ఉంటుంది. అందరినీ ఇన్ స్పైర్ చేసేలా మూవీ ఉంటుంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్’ అని అన్నారు.
సౌమిత్ మాట్లాడుతూ .. “డియర్ ఆస్ట్రోనాట్’ చిత్రంలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. అందరికీ కనెక్ట్ అవుతుంది. ప్రేక్షకులు అందరి పాత్రలతో ప్రయాణం చేస్తారు. మా సినిమా కచ్చితంగా హిట్ అవుతుంది. ఆ విజయంలో మార్తాండ్ గారికి కూడా షేర్ ఉంటుంది. మాకు ఈ అవకాశం ఇచ్చిన కార్తీక్ గారికి థాంక్స్’ అని అన్నారు. గీతా భాస్కర్ మాట్లాడుతూ .. “డియర్ ఆస్ట్రోనాట్’ అందరినీ ఆలోచింపజేస్తుంది. ఇంత గొప్ప సినిమాని తీసినందుకు కార్తీక్‌కి థాంక్స్. శేఖర్ కమ్ముల గారి వల్లే నాకు ఐడెంటిటీ వచ్చింది. ఈ సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. అందరూ చూడండి’ అని అన్నారు. లిరిసిస్ట్ గద్దం వీరు మాట్లాడుతూ .. “డియర్ ఆస్ట్రోనాట్’ చిత్రంలో నేను రెండు పాటలు రాశాను. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం వచ్చిన శేఖర్ కమ్ముల గారికి

దుమ్ములేపు తున్న ప్రభాస్ ఫౌజీ గ్లింప్స్.



రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న సినిమాల కోసం ఫ్యాన్స్ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. సాలార్ 2, కల్కి 2, ఫౌజీ, స్పిరిట్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. తాజాగా ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ‘ఫౌజీ’ చిత్ర గ్లింప్స్ (ఫైల్ నంబర్ 25) విడుదల చేశారు. 23న రాత్రి 9:30 గంటల ప్రాంతంలో విడుదల చేసిన ఈ రెండున్నర నిమిషాల గ్లింప్స్, సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ గ్లింప్స్‌లో ప్రభాస్ పాత్రకు ఇచ్చిన ఎలివేషన్లు ఒకెత్తయితే, వాటిని నేతాజీ సుభాష్ చంద్రబోస్ నోటి ద్వారా చెప్పించడం మరొక ఎత్తు. హిట్లర్, సుభాష్ చంద్రబోస్ ఇద్దరూ కలిసి ఒక భారతీయ గూఢచారి గురించి చర్చించుకోవడం, ఆ గూఢచారే మన ‘ఫౌజీ’ అని చూపించడం సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది.గ్లింప్స్ ద్వారా దర్శకుడు కథ యొక్క నేపథ్యాన్ని చాలా ఆసక్తికరంగా పరిచయం చేశారు. గ్లింప్స్‌లోని హిట్లర్, సుభాష్ చంద్రబోస్ విజువల్స్ చాలా సహజంగా, అచ్చం నిజమైన నాయకుల్లా కనిపించడంతో చాలామంది ఇవి ఏఐ సాయంతో క్రియేట్ చేసిన పాత్రలని అనుకున్నారు. అయితే, ఇవి ఏఐ విజువల్స్ కావు, నిజమైన నటులే ఈ పాత్రల్లో జీవించారు. ముఖ్యంగా సుభాష్ చంద్రబోస్ పాత్రలో అచ్చుగుద్దినట్లు సరిపోయిన ఆ నటుడు ఎవరో తెలుసా.?ఆయన మరాఠి నటుడు సుభోద్ బావే. మరాఠీ చిత్ర పరిశ్రమలో సుభోద్ బావేకు విశేషమైన గుర్తింపు ఉంది. ఆయన కేవలం నటుడే కాదు... రచయిత, దర్శకుడు మరియు నిర్మాత కూడా.. నాటకాల నుంచి సినిమాల వరకు 1990ల కాలంలో నాటక రంగంతో తన నటనా ప్రయాణాన్ని ప్రారంభించిన సుభోద్, 2002 నుంచి మరాఠీ, హిందీ చిత్రాల్లో నటించడం మొదలుపెట్టారు. కొంకణీ, మలయాళ భాషల్లోనూ మంచి పాత్రలు పోషించారు. కత్యర్ ఖల్జత్ గుసాలీ అనే సూపర్ హిట్ సినిమాతో ఆయన దర్శకుడిగా మారారు మారారు. 2015లో వచ్చిన ‘లోక్‌మాన్య: ఏక్ యుగపురుష్’ చిత్రంలో స్వాతంత్ర సమరయోధుడు బాలగంగాధర తిలక్ పాత్రలో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఇప్పుడు ‘ఫౌజీ’ చిత్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్

అది నా పోరపాటే.. నేను ఇంకాస్త గట్టిగా వాదించాల్సింది.



పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ జంటగా నటించిన సినిమా పెద్ది. డైరెక్టర్ బుచ్చిబాబు తెరకెక్కించిన ఈ మూవీ సూపర్ హిట్ అయ్యింది. కానీ ఇందులో అచ్చియమ్మ పాత్రలో నటించిన జాన్వీ కపూర్ ను చూపించిన విధానంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. మహిళలను కించపర్చేలా ఆమె పాత్రను చూపించారని.. అవసరానికి మించిన గ్లామర్, అలాగే అసభ్యకరంగా చూపించారంటూ సోషల్ మీడియాలో మండిపడ్డారు నెటిజన్స్. అలాగే పలువురు సెలబ్రిటీలు సైతం ఈ వివాదంపై రియాక్ట్ అయ్యారు. అయితే తాజాగా పెద్ది వివాదం పై జాన్వీ కపూర్ స్పందించారు. బాలీవుడ్ ప్రొడ్యూసర్ కరణ్ జోహర్ హోస్ట్ చేస్తున్న కాఫీ విత్ కరణ్ షోలో పాల్గొన్న జాన్వీ కపూర్ పెద్ది వివాదంపై తన ఆలోచనలను, అలాగే ఆ సమయంలో తాను మౌనంగా ఉండటానికి కారణాలను వెల్లడించింది. పెద్ది విషయంలో ఏం జరిగింది. అది నిన్ను చాలా విధాలుగా ప్రభావితం చేసిందని నాకు తెలుసు. ఎందుకంటే ఆరోజు నేను నీతో మాట్లాడాను. ఆ సీన్స్ చిత్రీకరిస్తున్నప్పుడు నువ్వు ఎందుకు ఆపలేదు అని ప్రశ్నించే వర్గం ఉంది. దీనిపై నీ సమాధానం ఏంటీ అని ప్రశ్నించారు కరణ్ జోహర్.దీనిపై జాన్వీ కపూర్ స్పందిస్తూ.. సినిమా కోసం ఎంతో మంది కష్టపడ్డారని నాకు తెలుసు. అందుకే ఆ విషయం గురించి మాట్లాడటానికి ఆలోచించాను. పెద్దిలో నా పాత్రను చూపించి తీరు సమాజంపై.. ముఖ్యంగా మహిళల పట్ల ఉండే దృక్పథంపై ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉందని అన్నారు జాన్వీ. అయితే ఈ విషయంలో నేను కూడా బాధ్యత తీసుకోవాలి. ఇప్పటికీ ఆ విషయంపై నాకు బాధగా ఉంది. ఆ భారాన్ని నేను ఎప్పటికీ మోస్తూనే ఉంటాను అని చెప్పుకొచ్చారు. ఇకపై తాను ఈ విషయం గురించి ఎక్కడా ప్రస్తావించాలనుకోవడం లేదని.. అలా మాట్లాడితే ఇతరులను నిందించినట్లు అవుతుందని అన్నారు. ఆ సమయంలో నేను నా అభ్యంతరాలను గట్టిగా వినిపించి ఉండాల్సింది అని అన్నారు.భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు మళ్లీ ఎదురుకాకుండా చూసుకోవడమే ఇప్పుడు తన ముందున్న లక్ష్యమని



రామాయణ’ సినిమా.. సీతారాముల కల్యాణం సాంగ్ వచ్చేసింది..

బాలీవుడ్ చాక్లెట్ బాయ్ రణ్‌బీర్ కపూర్, సౌతిండియన్ న్యాచురల్ బ్యూటీ సాయిపల్లవి సీతారాములుగా నటిస్తోన్న సినిమా రామాయణ. దంగల్ ఫేమ్ నితీశ్ తివారీ తెరకెక్కించిన ఈ పాన్ ఇండియన్ మైథలాజికల్ మూవీలో కన్నడ స్టార్ యశ్ రావణుడిగా కనిపించనున్నాడు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా నవంబర్ 05న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడడంతో ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్లతో బిజీ బిజీగా ఉన్నారు మేకర్స్. రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవితో పాటు చిత్ర బృందమంతా దేశ విదేశాల్లో పర్యటిస్తూ రామాయణం సినిమాను ప్రమోట్ చేస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజెలిస్, కాలిఫోర్నియాలో ప్రీమియర్ షోలు సైతం ప్రదర్శించగా సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. కాగా రామాయణ నుంచి ఇప్పటికే రెండు, మూడు పాటలతో సహా ట్రైలర్ ను కూడా రిలీజ్ చేశారు మేకర్స్. తాజాగా ఈ మూవీ నుంచి మరో సాంగ్ ను విడుదల చేశారు. ‘జత గూడే’ అంటూ సాగే ఈ పాట సీతారాముల కల్యాణం నేపథ్యంలో సాగుతుంది. ఈ పాటకు రాకేందు మౌళి లిరిక్స్ అందించగా.. శిరీష భాగవతుల ఆలపించారు. ఏఆర్ రెహమాన్ ఈ సాంగ్ ను కంపోజ్ చేశారు. కొన్ని నిమిషాల క్రితమే రిలీజైన ఈ సాంగ్ సంగీత ప్రియులను ఆకట్టుకుంటోందిరామయాణ సినిమా విషయానికి వస్తే.. నమిత్ మల్హోత్రాకు చెందిన ‘ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్’, యష్‌కు చెందిన ‘మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్’, ‘డిఎన్ఇజి’ సంస్థలు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించాయి. సన్నీ డియోల్, శోభన, కాజల్

హీరోయిన్ కీర్తి సురేశ్‌కు చేదు అనుభవం

టాలీవుడ్, కోలీవుడ్‌లలో తనదైన అభినయంతో, సహజమైన నటనతో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతున్న హీరోయిన్ కీర్తి సురేశ్. మహానటి సినిమాకుగానూ జాతీయ అవార్డు అందుకున్న ఈ అమ్మడు ఇప్పుడు కంటెంట్ ప్రాధాన్యత ఉన్న చిత్రాలను ఎంచుకుంటూ ప్రశంసలు అందుకుంటున్నారు. హిట్టు, ప్లాపులతో సంబంధమే లేకుండా ప్రేక్షకులు మెచ్చే కథలను ఎంపిక చేసుకుంటూ బిజీగా ఉంటుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి సురేశ్ తన జీవితంలో ఎదురైన ఊహించని సంఘటన గురించి పంచుకుంది. సినిమాలతో ఎప్పుడూ బిజీగా ఉండే ఈ బ్యూటీకి ఇటీవల విమాన ప్రయాణంలో ఒక చేదు అనుభవం ఎదురైనట్లు చెప్పుకొచ్చింది. సెలబ్రిటీలు ఎక్కడికి వెళ్లినా వారిని గుర్తించి అభిమానం చూపించడం సాధారణమే అయినప్పటికీ, కొంతమంది ప్రవర్తించే తీరు ఒక్కోసారి ఇబ్బందికరంగా మారుతుంటుంది. తాజాగా కీర్తి సురేశ్ విషయంలోనూ అదే జరిగిందని వెల్లడించింది.




వివరాల్లోకి వెళితే.. కీర్తి సురేశ్ తన భర్తతో కలిసి విమాన ప్రయాణంలో ఉన్న సమయంలో తోటి ప్రయాణికులలో ఒక వ్యక్తి మద్యం మత్తులో ఆమె వద్దకు వచ్చాడని తెలిపింది. విమానం గాల్లో ఉండగానే ఆ వ్యక్తి పరిమితులు మీరి ఆమెతో సెల్ఫీ దిగాలని తీవ్రంగా ఇబ్బంది పెట్టాడని వెల్లడించింది. కేవలం ఫొటో కోసమే కాకుండా, ఆయన ప్రవర్తించిన తీరు కాస్త అభ్యంతరకరంగా ఉండటంతో కీర్తి సురేశ్ తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని.. వెంటనే అతడికి దూరంగా జరిగినట్లు వెల్లడించింది.వెంటనే అప్రమత్తమైన తన భర్త ఆంటోని సీరియస్ అయ్యాడని.. అయినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో అక్కడే ఉన్న విమాన సిబ్బందిని పిలిచినట్లు తెలిపారు. వెంటనే అప్రమత్తమైన క్యాబిన్ క్రూ సిబ్బంది జోక్యం చేసుకుని ఆ వ్యక్తిని అక్కడి నుంచి పంపించివేశారని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం కీర్తి సురేశ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. సెలబ్రిటీల వ్యక్తిగత భద్రత

కోట్ల ఆస్తిపాస్తులున్న ఆటోలో తిరుగుతున్న స్టార్ హీరోయిన్..

సినీ తారల జీవితం

అనగానే మనకు వందల గా గుర్తొచ్చేది లగ్జరీ కార్లు, ఖరీదైన దుస్తులు, బ్రాండెడ్ వాచీలు, విలాసవంతమైన ఇళ్లు. వెండితెరపై తమ నటనతో ప్రేక్షకులను అలరించే సెలబ్రిటీలు నిజ జీవితంలోనూ ఎంతో విలాసంగా జీవిస్తుంటారని చాలామంది భావిస్తారు. అయితే కొందరు మాత్రం ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా సాధారణంగా ఉండటానికి ఇష్టపడతారు. ఓ స్టార్ హీరోయిన్ ఆటోలో ప్రయాణిస్తున్న వీడియో సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా సెలబ్రిటీలు బయటకు వస్తే ఖరీదైన కార్లలో కనిపిస్తుంటారు. కానీ తాజాగా ఓ అందాల భామ మాత్రం ఆటోలో ప్రయాణిస్తూ కనిపించింది. దీంతో ఆమె వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరంటే.. బాలీవుడ్‌తో పాటు దక్షిణాది ప్రేక్షకులకు సుపరిచితమైన రకుల్ ప్రీత్ సింగ్. రకుల్ ప్రీత్ సింగ్ తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.సాధారణంగా సెలబ్రిటీలు బయటకు వస్తే ఖరీదైన కార్లలో కనిపిస్తుంటారు. కానీ తాజాగా ఓ అందాల భామ మాత్రం ఆటోలో ప్రయాణిస్తూ కనిపించింది. దీంతో ఆమె వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరంటే.. బాలీవుడ్‌తో పాటు దక్షిణాది



Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224